విలేకరులు కావలెను
చట్టం మీ చుట్టం
ప్రతి క్షణం ప్రజల పక్షం నిలబడే
చట్టం మీ చుట్టం దినపత్రికకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను.
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
9581419999

# చట్టం మీ చుట్టం
జాతీయ తెలుగు దిన పత్రిక

సంపుటి : 14 ● సంచిక : 131 Simultaneously Published from Kurnool AP &TS, Bengaluru, Mumbai, Chennai, Kerala, Patna, Kolkata & Delhi మంగళవారం 26 మే 2026 ● పేజీలు : 8 ● వెల 2/-

## నాలుగోసారి పెరిగిన పెట్రో ధరలు

### పెట్రోల్‌పై రూ.2.61, డీజిల్‌పై రూ.2.71 పెంపు



**న్యూఢిల్లీ,మే25 :** దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు మళ్లీ పెరగడంతో ప్రజలపై ఆర్థిక భారం మరింత పెరిగింది. ప్రభుత్వ రంగ చమురు సంస్థలు తాజా ధరల సవరణలో భాగంగా లీటర్

మిగతా 2వ పేజీలో..

## పాక్ మధ్యవర్తిత్వంపై భారత్‌కు అభ్యంతరం లేదు

### అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో



**న్యూఢిల్లీ,మే25 చట్టం న్యూస్ :** అమెరికా–ఇరాన్ శాంతి చర్చల్లో పాకిస్థాన్ మధ్యవర్తిత్వం వహించడంపై భారత్‌కు ఎలాంటి అభ్యంతరమూ లేదని అగ్రరాజ్య విదేశాంగ మంత్రి మార్కో రుబియో పేర్కొన్నారు. నాలుగు రోజుల పర్యటన

మిగతా 2వ పేజీలో..

## గోదావరి పుష్కరాలకు 10కోట్ల మంది

### అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు ఉండాలి


### రాజమహేంద్రిలో అధికారులతో పవన్ సమీక్ష

**రాజమండ్రి,మే25 చట్టం న్యూస్ :** గోదావరి పుష్కరాలకు సుమారు 10 కోట్ల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నామని, అందుకు తగిన విధంగా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశించారు. గోదావరి పుష్కరాల–2027 ఏర్పాట్లపై పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఈ క్రమంలో పుష్కరాల ఏర్పాట్లపై రాజమహేంద్రవరం కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు శాఖల అధికారులు, కూటమి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పనులు ఎలా జరుగుతున్నాయని అధికారులను అడిగి డిప్యూటీ సీఎం తెలుసుకున్నారు. ఈ క్రమంలో అధికారులకు పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో అధికారుల పనితీరుపై డిప్యూటీ సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. ఏడాది వ్యవధిలో రూ.8,600 కోట్లతో చేపట్టాల్సిన పనులకు ఇంకా డీపీఆర్‌లు ఎందుకు సిద్ధం కాలేదని ప్రశ్నించారు. ఒకే సంవత్సరంలో 7 వేల పనులను ఎలా పూర్తి చేస్తారని నిలదీశారు. ముఖ్యంగా పుష్కరాల నిర్వహణలో టూరిజం శాఖ నుంచి సరైన సన్నద్ధత ఎందుకు కనిపించడం లేదని మందలించారు. ఇష్టానుసారంగా ఖర్చు పెడదామని అనుకుంటే కేంద్రప్రభుత్వం నిధులు ఇవ్వదని స్పష్టం చేశారు. ప్రణాళికాబద్ధంగా, నాణ్యతతో పనులు చేయాలని దిశానిర్దేశర చేశారు. హడావిడిగా పాచిపోయిన సిమెంట్‌తో పనులు చేస్తే అవి కూలిపోతాయని హెచ్చరించారు. గత పుష్కరాల్లో జరిగిన తొక్కిసలాట వంటి ఘటనలు మళ్లీ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని పవన్ కల్యాణ్ సూచించారు. గోదావరి పుష్కరాలు అంటే కేవలం రాజమండ్రికే పరిమితం కాదని, 6 జిల్లాల్లోని 274

మిగతా 2వ పేజీలో..



## రతన్ టాటా హబ్ ద్వారా స్టార్టప్‌లకు ప్రోత్సాహం



- వంద యూనికార్న్ సంస్థల ఏర్పాటు లక్ష్యం
- విలేజ్ టూ గ్లోబల్ మా ప్రభుత్వ నినాదం
- దేశ ఆర్థిక వ్యవస్థకు సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలలే ఊతం
- విజయవాడ ఎంఎస్ఎంఈ గ్రోత్ సమ్మిట్ లో చంద్రబాబు

**అమరావతి,మే25 చట్టం న్యూస్ :** రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా స్టార్టప్‌లను ప్రోత్సహిస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఏపీ నుంచి వంద యునికార్న్ సంస్థలు ఏర్పాటు చేయాలని తాము లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. వచ్చేది నాలెడ్జ్ ఎకానమీ అని.. దీనిని అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. విలేజ్ టు గ్లోబల్ మార్కెట్ అనేది తమ ప్రభుత్వ నినాదమని ఉద్ఘాటించారు. ఒక పరిశ్రమ వ్యర్థాలు.. మరో పరిశ్రమకు ముడి సరుకుగా మారుతుందని వివరించారు. సర్క్యులర్ ఎకానమీ వ్యవస్థ, ఎంఎస్ఎంఈ ఎకో సిస్టమ్ తయారు కావాలని ఆకాంక్షించారు. సోమవారం విజయవాడలో ఎంఎస్ఎంఈ గ్రోత్ సమ్మిట్ - 2026 జరిగింది. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. దేశ ఆర్థిక వ్యవస్థకు సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈలు) వెన్నెముక అని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ రంగం యువత కలలకు వేదికని చెప్పారు. విజయవాడలో నిర్వహించిన ఎంఎస్ఎంఈ గ్రోత్ సమిట్‌లో స్టాళ్లను సందర్శించి, స్టార్టప్ సంస్థలు తయారు చేసిన ఉత్పత్తులను పరిశీలించారు. అనంతరం 38 పారిశ్రామిక పార్కులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయం తర్వాత ఎక్కువమందికి ఉపాధి కల్పిస్తున్న రంగం ఎంఎస్ఎంఈ అని అన్నారు. మహిళా ఉత్పత్తులను ప్రపంచానికి పరిచయం చేసేది ఎంఎస్ఎంఈలే. ఇవి సరికొత్త ఆలోచనలకు వేదిక కావాలి. ఈ వేదిక ద్వారా అనేక ఒప్పందాలకు శ్రీకారం చుట్టాం. రాష్ట్రంలో కోటి ఎంఎస్ఎంఈలు ప్రారంభం కావాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ప్రత్యేక రాయితీలు ఇస్తున్నాం. 175 ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నాం. రాష్ట్రంలో 550 ఇండస్ట్రియల్ పార్కులు ఉన్నాయి. నియోజకవర్గానికి ఒకటి చొప్పున 175 ఎంఎస్ఎంఈ పార్కులు వస్తున్నాయి. ఇవి సరికొత్త ఆలోచనలకు వేదికలు కావాలని చంద్రబాబు అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరిట ఓ కళావేదికను ఇవాళ ప్రారంభించుకుని ఎంఎస్ఎంఈ సమ్మిట్ - 2026 నిర్వహిస్తున్నామని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. 4.4 ఎకరాల్లో 1.45 చదరపు అడుగుల స్థలంలో ఈ కన్వెన్షన్ సెంటర్ నిర్మించామని తెలిపారు. ఓ చిన్న ఆలోచనను పెద్ద పరిశ్రమగా మార్చే అవకాశం ఎంఎస్ఎంఈలకు మాత్రమే ఉందని ప్రస్తావించారు. దేశంలో వ్యవసాయం తర్వాత ఎక్కువ ఉద్యోగాలు కల్పిస్తున్న రంగం ఇదేనని చెప్పుకొచ్చారు. ఏపీలో వనరులు వినియోగించుకునేలా ఎంఎస్ఎంఈలకు అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. ఎంఎస్ఎంఈ పాలసీతో పాటు ప్రైవేటు పారిశ్రామిక పార్కుల పాలసీలు తీసుకువచ్చామని సీఎం పేర్కొన్నారు. ఈ సమ్మిట్ ద్వారా స్టార్టప్‌లు, పారిశ్రామిక యూనిట్‌లు, నిపుణులు, బ్యాంకులు ఒకే వేదికపైకి

మిగతా 2వ పేజీలో..

## పద్మపురస్కారాన్ని స్వీకరించిన హర్మన్ ప్రీత్ కౌర్



**న్యూఢిల్లీ,మే25 :** ప్రతిష్ఠాత్మక పద్మ పురస్కారాన్ని భారత మహిళల కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ స్వీకరించింది. రాష్ట్రపతి భవన్‌లో సోమవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతులు మీదుగా హర్మన్‌ప్రీత్ పద్మ శ్రీ అవార్డును అందుకున్నారు. టీమిండియా కలను సాకారం చేసి.. మహిళా క్రికెట్ వికాసానికి తోడ్పడిన ఆమెను ఈ సందర్భంగా ముర్ము అభినందించారు. పద్మశ్రీకి ఎంపికైన

మిగతా 2వ పేజీలో..

## మహారాష్ట్రలో లోయలోకి దూసుకెళ్లిన స్కార్పియో

### ఎనిమిది మంది సంఘటనా స్థలంలోనే మృతి

**ముంబై,మే25 :** మహారాష్ట్రలో ఘోర ప్రమాదం జరిగింది. రాయగఢ్‌లోని అంబెనాలి ఘాట్ సమీపంలో నదీ లోయలోకి స్కార్పియో వాహనం దూసుకెళ్లిన ఘటనలో ఎనిమిది మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతదేహాలను వెలికితీసేందుకు సహాయక బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి. ఇప్పటివరకు ఇద్దరి మృత దేహాలను బయటకు తీయగా, మిగిలిన వారికోసం గాలిస్తున్నారు. మహాబలేశ్వర్, పొలాద్‌పూర్ మధ్య ఉన్న అంబెనాలి ఘాట్ వద్ద ఈ ఘోర ప్రమాదం జరిగింది. ప్రమాద సమయంలో వాహనంలో ప్రయాణిస్తున్న ఎనిమిది మంది ప్రయాణికులు మృతిచెందినట్లు సమాచారం. నది సుమారు 500 నుంచి 700 అడుగుల లోతు వరకు ఉంటుందని అంచనా వేశారు అధికారులు. స్కార్పియో ఎస్‌యూవీ సతారా జిల్లాలోని ఆస్‌గావ్‌కు ప్రాంతానికి చెందినదిగా పోలీసులు గుర్తించారు. బాధితులంతా సతారాకు చెందినవారేనని తెలుస్తోంది. వారు దాపోలి నుంచి సతారాకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని ఓ సీనియర్ పోలీస్ అధికారి తెలిపారు.

## 123 మున్సిపాలిటీల్లో 14వందల కోట్లతో డ్రైనేజీలు

### మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ వెల్లడి

**నెల్లూరు,మే25 చట్టం న్యూస్ :** ఏపీలోని 123 మున్సిపాల్టీల్లో రూ.14వందల కోట్లతో డ్రైనేజీ పనులు జరుగుతున్నాయని మంత్రి నారాయణ పేర్కొన్నారు. నెల్లూరు నగరంలో పలు మున్సిపల్ స్కూళ్లను దాతల సహకారంతో కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. హైబ్రిడ్ ద్వారా మహానాడు నిర్వహణకు ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. గతంలో మహానాడు మాదిరిగానే తీర్మానాలు, ఆమోదాలు ఉంటాయని చెప్పారు. కచ్చితంగా కార్యకర్తలకు మాట్లాడే అవకాశం ఉంటుందని అన్నారు. నెల్లూరులో మంత్రి నారాయణ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వైసీపీ

మిగతా 2వ పేజీలో..

## తాజ్‌మహల్ సందర్శించిన మార్కో రుబియో

### గంటన్నరపాటు అక్కడ గడిపిన రుబియో జంట




**న్యూఢిల్లీ,మే25 చట్టం న్యూస్ :** అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో తాజ్‌మహల్ అందానికి ఫిదా అయ్యారు. భారత్ పర్యటనలో భాగంగా ఆగ్రాలోని తాజ్‌మహల్‌ను కొద్ది సేపటి క్రితం సందర్శించారు. ఆయనతో పాటు భార్య జెనెట్ రుబియో, భారత్‌లోని అమెరికా రాయబారి సెర్జియో గోర్ కూడా తాజ్‌మహల్‌ను సందర్శించారు. ఈ నేపథ్యంలో తాజ్ వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు తాజ్ మహల్ వద్ద

మిగతా 2వ పేజీలో..

## శ్రీవారిని దర్శించుకున్న రామ్మోహన్ నాయుడు

### స్వామి దర్శనం చేయించి తీర్థప్రాసాలు అందచేత



**తిరుమల,మే25 చట్టం న్యూస్ :** తిరుమల వేంకటేశ్వరస్వామిని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కుటుంబ సమేతంగా సోమవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీవారికి ప్రత్యేక పూజలు చేశారు. దర్శనం అనంతరం ఆలయ అధికారులు ఆయనకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆదివారం కాలినడకన ఆయన తిరుమలకు చేరుకున్నారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడారు. ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో భక్తులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తిరుమలకు వచ్చే భక్తులు తాగునీరు, ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధపెట్టాలని తెలిపారు. తిరుమలలో భక్తుల రద్దీ భారీగా పెరిగినా టీటీడీ

మిగతా 2వ పేజీలో..

## నీట్ ప్రవేశ పరీక్షాపత్రం లీక్ కేసు

### గత ఘటనల నుంచి గుణపాఠం నేర్చుకోని ఎన్‌టిఎ

### సుప్రీం ధర్మాసనం అసహనం



న్యూఢిల్లీ,మే25 **చట్టం న్యూస్ :** దేశవ్యాప్తంగా దుమారం రేపిన నీట్ ప్రశ్నపత్రం లీక్ వ్యవహారంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఎన్ని ఆదేశాలు జారీ చేసినా.. గత పేపర్ లీక్ ఘటనల నుంచి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఎలాంటి గుణపాఠాలు నేర్చుకోలేదని అత్యున్నత న్యాయస్థానం అసహనం వ్యక్తంచేసింది. ఈ వ్యవహారంపై ఎన్‌టీఏతో పాటు కేంద్రం, సీబీఐకి నోటీసులు జారీ చేసింది. ఈ ఏడాది మే 3వ తేదీన దేశవ్యాప్తంగా జరిగిన నీట్ యూజీ 2026 పరీక్షకు సంబంధించిన ప్రశ్నపత్రం లీకవడం వివాదాస్పదమైన సంగతి తెలిసిందే. అంతకుముందు

మిగతా 2వ పేజీలో..

## పెట్రో ధరల పెంపు ఎవరి కోసం

### ఎవిర లాభంకోసం ధరలు పెంచుతున్నారు

### కేంద్రం తీరుపై మండిపడ్డ మల్లికార్జన ఖర్గే



**న్యూఢిల్లీ,మే25: చట్టం న్యూస్ :** శంలో రోజురోజుకు పెరుగుతోన్న ఇంధన ధరల పై కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే ఆందోళన వ్యక్తంచేశారు. ఈ రోజూవారీ దోపిడీ వల్ల ఎవరు లాభపడుతున్నారని ప్రశ్నించారు. సామాన్యుల పొదుపును తగలబెట్టడానికి మోదీ ప్రభుత్వం పెట్రోల్ చల్లుతోందని విమర్శించారు. 2014లో రూ.71.41 ఉన్న లీటర్ పెట్రోల్ ధరను మోదీ సర్కారు 2026 నాటికి రూ.102.12కు చేర్చిందని ఎద్దేవా చేశారు. రెండు వారాల లోపే పెట్రోల్, డీజిల్ ధరలను పెంచడం ఇది నాలుగోసారి అని.. ఈ రోజువారీ ఇంధన దోపిడీ ఇంకా ముగిసిపోలేదన్నారు. గత 12 ఏళ్లలో మోదీ ప్రభుత్వం ఇంధనంపై రూ.43 లక్షల కోట్లు దోచుకుందని దుయ్యబట్టారు. పెట్రోల్, డీజిల్ ధరలు నాలుగోసారి పెరగడంతో ఈరోజు హెచ్‌పీసీఎల్, బీపీసీఎల్, ఐఓసీ షేర్లు వరుసగా 5.8, 4.44, 3.90 శాతం పెరిగాయన్నారు. ప్రజల అవసరాల కంటే లాభానికే ప్రాధాన్యం ఇవ్వడం భాజపా నైజమన్నారు. ఇంధన ధరల పేరుతో రైతుల నుంచి

మిగతా 2వ పేజీలో..

## 123 మున్సిపాలిటీల్లో 14వందల కోట్లతో డ్రైనేజీలు

**మొదటి పేజి తరువాయి..**

అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి నారాయణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రక్తచరిత్ర ఎవరిదో ఏపీ ప్రజలందరికీ తెలుసునని చెప్పుకొచ్చారు. జగన్ అండ్ కో అసత్యాలు మాట్లాడేస్తే జనం నమ్మరని అన్నారు. రక్తచరిత్ర తెలుసు కాబట్టే గత ఎన్నికల్లో వైసీపీని 11సీట్లకు ప్రజలు పరిమితం చేశారని.. ఈ సారి జీరో తప్పదని హెచ్చరించారు. తమ ప్రభుత్వంపై కావాలని జగన్ అండ్ కో అసత్య ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. వైసీపీ హయాంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు ఎందుకు వినియోగించలేదని ప్రశ్నించారు. చివరకు స్వచ్ఛభారత్ నిధులను కూడా వినియోగించలేదని ఆగ్రహించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పారదర్శకంగా డీఎస్సీ పరీక్షలు నిర్వహించి, నిజాయతీగా పోస్టులు కేటాయించారని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వంపై జగన్ అండ్ కో విమర్శలు చేయడం దారుణమని దుయ్యబట్టారు.

## నీట్ ప్రవేశ పరీక్షాపత్రం లీక్ కేసు

**మొదటి పేజి తరువాయి..**

2024లోనూ ఈ పరీక్ష పేపర్ లీక్ చోటుచేసుకుంది. దీంతో ఏటా ఈ ప్రవేశ పరీక్ష నిర్వహిస్తోన్న ఎన్‌టీఏపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలోనే వైద్య విద్య ప్రవేశపరీక్ష నిర్వహణ కోసం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీకి బదులుగా ఓ స్వతంత్ర సంస్థను ఏర్పాటుచేయాలని కోరుతూ ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై సోమవారం విచారణ జరిపిన న్యాయస్థానం.. ఎన్‌టీఏ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసింది. 'ఎన్‌టీఏ తమ వైఫల్యాల నుంచి ఎలాంటి పాఠాలు నేర్చుకోకపోవడం విచారకరం. ఈ అంశం గతంలోనూ సుప్రీంకోర్టును చేరింది. అప్పుడు మానిటరింగ్ కమిటీని ఏర్పాటుచేశాం. ఆ కమిటీ కొన్ని ప్రతిపాదనలు చేయగా.. వాటిని ఎన్‌టీఏ అంగీకరించింది. మరి వాటి అమలు కోసం ఎలాంటి చర్యలు చేపట్టారో మేం తెలుసుకోవాలనుకుంటున్నాం. ఆ వివరాలకు సంబంధించి గురువారం లోగా అఫిడవిట్ దాఖలు చేయండని ధర్మాసనం ఎన్‌టీఏను ఆదేశించింది. దీంతో పాటు ఈ పిటిషన్‌పై తమ స్పందన తెలియజేయాలంటూ కేంద్రం, సీబీఐకి కూడా సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది.

## రతన్ టాటా హబ్ ద్వారా స్టార్టప్‌లకు ప్రోత్సాహం

**మొదటి పేజి తరువాయి..**

వచ్చాయని వివరించారు. వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్‌ప్రెన్యూర్ కింద పెద్ద ఎత్తున పారిశ్రామిక యూనిట్‌లు ఏర్పాటు కావాలని సూచించారు. రూ.500 కోట్ల మేర పారిశ్రామిక ప్రోత్సాహకాలు కూడా ఇప్పటికే విడుదల చేశామని చెప్పుకొచ్చారు. రూ.200 కోట్లతో క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ కూడా ప్రారంభిస్తున్నామని వివరించారు. ప్రతీ నియోజక వర్గంలో ఒక ఏంఎస్ఎంఈ పారిశ్రామిక పార్క్ ఏర్పాటు చేయాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని సీఎం చంద్రబాబు తెలిపారు. ఇవాళ శంకుస్థాపన చేసిన 38 పార్కులతో పాటు వందపార్కులకు ఇప్పటికే శంకుస్థాపన చేశామని ప్రస్తావించారు. ఎలాంటి వివాదాలు లేకుండా ఈ పారిశ్రామిక పార్కులకు భూములు ఇచ్చిన రైతులకు ధన్యవాదాలు తెలిపారు. ప్రైవేటు పారిశ్రామిక పార్కులకు కూడా ఇన్సెంటివ్స్ ఇస్తామని స్పష్టం చేశారు. శ్రీసిటీ విజయవంతమైన పారిశ్రామిక పార్క్ అని చెప్పుకొచ్చారు. రూ.28 వేల కోట్ల కార్పస్ ఫండ్ డ్వాక్రా మహిళల సంఘాల వద్ద ఉందని తెలిపారు. ఈ ఏడాది 5 లక్షల మంది డ్వాక్రా సంఘాల మహిళలను ఎంటర్ ప్రెన్యూర్లుగా మారుస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. కార్యక్రమంలో మంత్రులు టిజి భరత్, డోలా బాలవీరాంజనేయ స్వామి, శ్రీనివాస్, ఎంపి కేశినేని చిన్ని, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## పద్మపురస్కారాన్ని స్వీకరించిన హర్మన్ ప్రీత్ కౌర్

**మొదటి పేజి తరువాయి..**

రోహిత్ శర్మ మాత్రం అవార్డు వేడుకలో కనిపించలేదు. నిరుడు సొంతగడ్డపై భారత జట్టుకు వన్డే ప్రపంచకప్ కట్టబెట్టిన హర్మన్‌ప్రీత్ కౌర్ చరిత్ర సృష్టించింది. 48 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ టీమిండియాను విశ్వవిజేతగా నిలిపింది. దిగ్గజ కెప్టెన్లు డయానా ఎడుల్జి, శాంత రామస్వామి, అంజుమ్ చోప్రా, మిథాలీ రాజ్ వంటి వాళ్లకు సాధ్యమవ్వని ఘనతను సొంతం చేసుకున్న కౌర్‌ను భారత ప్రభుత్వం పద్మ శ్రీతో సత్కరించింది. రాష్ట్రపతి భవన్‌లో సోమవారం సంప్రదాయ దుస్తుల్లో హాజరైన హర్మన్‌ప్రీత్ ప్రెసిడెంట్ ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డును అందుకుంది. నవంబర్ 2న జరిగిన ఫైనల్లో దక్షిణాఫ్రికాను 52 పరుగుల తేడాతో ఓడించిన భారత జట్టు తొలిసారి జగజ్జేతగా అవతరించింది.

## తాజ్‌మహల్ సందర్శించిన మార్కో రుబియో

**మొదటి పేజి తరువాయి..**

దాదాపు గంటన్నర పాటు గడిపిన రుబియో దంపతులు సందర్శకుల పుస్తకంలో ప్రత్యేక సందేశం రాశారు. 'ప్రపంచంలోనే గొప్ప సంపదను సందర్శించేందుకు మాకు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు' అంటూ రుబియో దంపతులు సంతోషం వ్యక్తం చేశారు. మార్కో రుబియో నాలుగు రోజుల పాటు భారత్‌లో పర్యటించేందుకు వచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పటికే ఆయన కోల్‌కతా, న్యూఢిల్లీ పర్యటనలు పూర్తి చేసి, ప్రధాని నరేంద్ర మోదీ, విదేశాంగ మంత్రి జైశంకర్‌తో కీలక చర్చలు జరిపారు . మంగళవారం జరగబోయే క్వాడ్ దేశాల విదేశాంగ మంత్రుల సమావేశంలో పాల్గొంటారు. అనంతరం భారత పర్యటనను పూర్తి చేసుకుని అమెరికాకు పయనమవుతారు.

## శ్రీవారిని దర్శంచుకున్న రామ్మోహన్ నాయుడు

**మొదటి పేజి తరువాయి..**

చేపడుతున్న ఏర్పాట్లు అద్భుతంగా ఉన్నాయని కేంద్రమంత్రి ప్రశంసించారు. దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా టీటీడీ అధికారులు సమర్థవంతంగా సేవలు అందజేస్తున్నారని పేర్కొన్నారు. అన్ని వసతులు సమృద్ధిగా ఉండటంతో భక్తులు ఆనందంగా శ్రీవారిని దర్శించుకుంటు న్నారని తెలిపారు. తిరుమలలో భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం, టీటీడీ కలిసి కృషి చేస్తున్నాయని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

## పెట్రో ధరల పెంపు ఎవరి కోసం

**మొదటి పేజి తరువాయి..**

ఎంఎస్ఎంఈల వరకు, సమాజంలోని ప్రతి వర్గం భాజపా దోపిడీ భారాన్ని మోస్తోందన్నారు. దేశవ్యాప్తంగా నేడు మరోసారి భారీగా పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయి. లీటర్ పెట్రోల్‌పై రూ.2.84, డీజిల్‌పై రూ.2.86 చొప్పున ప్రభుత్వ రంగ చమురు సంస్థలు పెంచాయి. పెంచిన ధరలు ఇవాళ ఉదయం 6 గంటల నుంచి అమల్లోకి వచ్చాయి. కాగా ఇప్పటికే మూడు విడతలుగా పెట్రోల్, డీజిల్ ధరలను పెంచిన విషయం తెలిసిందే. దీంతో దిల్లీలో పెట్రోల్ ధర రూ.102.12, డీజిల్ రూ.95.20కు చేరింది. హైదరాబాద్‌లో లీటర్ పెట్రోల్ ధర రూ.115.58, డీజిల్ ధర రూ.103.74గా ఉంది.

## పాక్ మధ్యవర్తిత్వంపై భారత్‌కు అభ్యంతరం లేదు

**మొదటి పేజి తరువాయి..**

నిమిత్తం భారతదేశంలో ఉన్న రుబియో మంగళవారం జరగబోయే క్వాడ్ దేశాల విదేశాంగ మంత్రుల సమావేశానికి హాజరుకాబోతున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా మీడియాతో మాట్లాడిన రుబియో.. భారత్, పాక్ సంబంధాల గురించి స్పందించారు. 'భారత్‌కు పాకిస్థాన్ విషయంలో ఉన్న ప్రధాన ఆందోళనలు ఉగ్రవాద సంస్థల గురించే. వాటికి ఇరాన్ చర్చల్లో పాకిస్థాన్ పాత్రతో సంబంధం లేదు. పాక్ భూభాగం నుంచి పనిచేస్తూ భారతదేశాన్ని లక్ష్యంగా చేసుకుంటున్న సాయుధ ఉగ్రవాద బృందాల గురించే ఇండియన్లు ఎక్కువగా మాట్లాడతారు. వారు దాని గురించే ఎప్పుడూ ఆందోళన చెందుతూ ఉంటారు. కానీ ఇరాన్ విషయంలో మధ్యవర్తిత్వం గురించి ప్రస్తావన రాలేదు. దాని గురించి వారు ఫిర్యాదు చేస్తారని నేను అనుకోను' అని రుబియో పేర్కొన్నారు. ఃారతదేశం అమెరికాకు అత్యంత ముఖ్యమైన వ్యూహాత్మక భాగస్వామి అని, ప్రముఖ వాణిజ్య భాగస్వామి అని రుబియో అభివర్ణించారు. 'ఈ బంధం బలంగా కొనసాగుతుందని నేను భావిస్తున్నాను. ప్రస్తుత అమెరికా పరిపాలన ముగిసేనాటికి రెండు దేశాల మధ్య బంధం మునుపెన్నడూ లేనంత బలంగా ఉంటుందని నేను నమ్ముతున్నాను' అని రుబియో అన్నారు.

# గోదావరి పుష్కరాలకు 10కోట్ల మంది

**మొదటి పేజి తరువాయి..**



పంచాయతీల్లో ఏర్పాట్లు చేయాల్సి ఉంటుందని పవన్ కల్యాణ్ తెలిపారు. అన్ని ప్రాంతాల్లో భక్తులకు సమాన సౌకర్యాలు కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. పుష్కరాల పనుల సన్నద్ధతపై రాష్ట్ర కేబినెట్‌లో చర్చిస్తామని వెల్లడించారు. కేంద్ర నిధుల కోసం ప్రధానమంత్రి నరేంద్రమోదీ వద్దకు వెళ్లే సమయంలో అన్నివిధాలుగా సిద్ధంగా ఉండాలని అధికారులకు సూచించారు. గోదావరి నదిలో భక్తులు మురికినీళ్లలో స్నానం చేయడం సరికాదని పేర్కొన్నారు. గోదావరి కాలుష్య నివారణకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పర్యావరణ పరిరక్షణతో పాటు పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. గోదావరి పుష్కరాలను విజయవంతం చేయడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు, అన్ని శాఖలు సమన్వయంతో కలిసి పనిచేయాలని పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. అలాగే, తూర్పుగోదావరి జిల్లా అధికారులతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో గోదావరి నది కాలుష్యానికి కారణాలపై ఆరా తీశారు. క్లీన్ కృష్ణా, గోదావరి మిషన్ పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పరిశ్రమ వ్యర్థాలు ఎట్టి పరిస్థితుల్లోనూ నదుల్లో కలవకూడదని హుకుం జారీ చేశారు. పరిశ్రమ వ్యర్థాలపై పీసీబీ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కలుషిత నీరు సాగునీటి కాలువల్లో కలవకుండా చర్యలు చేపట్టాలని మార్గనిర్దేశర చేశారు. మురుగునీటిని శుద్ధి చేశాకే నదులు, కాలువల్లో కలపాలని సూచించారు. మురుగునీటి హాట్ స్పాట్లు ఎక్కడెక్కడ ఉన్నాయో గుర్తించాలని నిర్దేశిరచారు. కాలుష్య నివారణకు కలెక్టర్లు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పంచాయతీల్లో మురుగునీరు ఎందుకు శుద్ధి చేయట్లేదని ప్రశ్నించారు. మురుగునీటిని నేరుగా పంట కాలువల్లో ఎందుకు కలిపేస్తున్నారని నిలదీశారు. నదిలో, తాగునీటిలో మురుగునీటిని కలపడం సరికాదని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# అక్రమ మట్టి రవాణాపై చర్యలు తీసుకోవాలి





### విలాసాగర్‌లో బిజెపి బృందం పరిశీలన

**బోయిన్ పల్లి మండలం / మే 25 ,(చట్టం బ్యూరో) :** బోయిన్ పల్లి మండలంలోని విలాసాగర్ గ్రామ పరిధిలో గల పెద్ద చెరువులో జరుగుతున్న నల్లమట్టి తవ్వకం మరియు రవాణాపై భారతీయ జనతా పార్టీ బోయిన్పల్లి మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు ఎడపల్లి పరశురామ్ గారి నాయకత్వంలో స్థల పరిశీలన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం మంజూరు చేసిన అనుమతులకు విరుద్ధంగా అధిక మొత్తంలో నల్లమట్టి తరలింపు జరుగుతున్నట్లు గుర్తించబడింది. అలాగే అనుమతించిన లోతు కంటే ఎక్కువ లోతులో మట్టి తవ్వకాలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అనుమతి ఇచ్చిన వాహనాల స్థానంలో ఇతర వాహనాలను మట్టి రవాణాకు వినియోగిస్తున్నట్లు కూడా గుర్తించబడింది. పరిశీలనకు వెళ్లిన సమయంలో అనుమానాస్పదంగా కొన్ని వాహనాలు హడావిడిగా అక్కడి నుండి వెళ్లిపోవడం మరిన్ని అనుమానాలకు తావిచ్చింది.

దీనిపై వెంటనే సంబంధిత పై అధికారులకు మరియు పోలీస్ శాఖకు సమాచారం అందజేసి, సంబంధిత కాంట్రాక్టర్‌తో పాటు అక్రమ రవాణాలో పాల్గొన్న వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది.

ప్రజలకు ఉపయోగపడాల్సిన నల్లమట్టిని అక్రమంగా తరలిస్తూ ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించే చర్యలను భారతీయ జనతా పార్టీ సహించదని, వెంటనే అక్రమాలను అరికట్టకపోతే ప్రజల తరఫున పెద్ద ఎత్తున పోరాట కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నరసింహ చారి, మాజీ మండల అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి ,మండల ప్రధాన కార్యదర్శులు మెరుపుల గంగాధర్ గౌడ్ ,రాజేంద్రప్రసాద్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు జువ్వెంతుల శ్రీనివాసరెడ్డి, సీనియర్ నాయకులు కొండం శ్రీనివాస్ రెడ్డి, పెంచాల మహేష్ ,మండల సోషల్ మీడియా కన్వీనర్ భాస్కర్ రెడ్డి, బూత్ అధ్యక్షులు అనిల్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పండుగ వాతావరణంలో ఐఎంఎస్ భవనాలకు సీఎం శంకుస్థాపన





- **103 ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణాలకు (వర్చువల్) శ్రీకారం**
- **13 అంగన్వాడి కేంద్రాలకు (వర్చువల్) ప్రారంభోత్సవం**
- **జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అధికారులు**

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / మే 25 ,(చట్టం బ్యూరో) :** రాష్ట్ర వ్యాప్తంగా ఒకేసారి 8 వేల ఇందిరా మహిళా శక్తి (ఐఎంఎస్) భవనాల నిర్మాణాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం హైదరాబాద్ నుంచి (వర్చువల్) విధానంలో పండుగ వాతావరణంలో శంకుస్థాపన చేశారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగాలిమహిళా సంక్షేమ వారోత్సవాలలి సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఒకేసారి 8 వేల ఇందిరా మహిళా శక్తి (ఐఎంఎస్) భవనాల నిర్మాణాలకు (వర్చువల్) విధానంలో శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అధికారులు, మహిళా సమాఖ్య ల సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలోని ఆయా మండలాల్లో 103 ఇందిరా మహిళా శక్తి భవనాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి (వర్చువల్) విధానంలో శంకుస్థాపన చేశారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. అలాగే 13 నూతన అంగన్వాడీ కేంద్రాల నిర్మాణం పూర్తి కాగా, వాటిని వర్చువల్ విధానంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు

**రాయికల్ మే 25 చట్టం :** మండలంలోని రామాజీపేట గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ మల్లికార్జున స్వామి వారి బ్రహ్మోత్సవాలలో బాగంగా సోమవారం మల్లికార్జున స్వామికి బోనాల పండుగ నిర్వహించారు. ఓగ్గుడోలు చప్పుల మధ్య, ఢమరుక మోతల నడుమ మల్లికార్జున స్వామి నామ స్మరణతో మహిళలు,గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి, ఊరేగింపుగా బోనాలను తీసుకు వచ్చి స్వామి వారికి నైవేద్యంగా సమర్పించారు. వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా ఉదయం స్వామి వారికి పంచామృత అభిషేకాలు చేసి,ఆలయం ముందు మల్లన్న పట్నాలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం శివసత్తులు పునకాలతో మల్లన్న పట్నాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ వాసరి రవి యాదవ్, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ గురు మల్లారెడ్డి, వేల్పుల చిన్న నర్సయ్య,వార్డు సభ్యులు గోనె విష్ణు యాదవ్, మద్రి తిరుపతి యాదవ్, ఎటామ్ గంగారెడ్డి యాదవ్, గోనె బుచ్చ న్న యాదవ్, వేల్పుల స్వామి యాదవ్, బోయిని నరేందర్ యాదవ్,గడ్డం మల్లారెడ్డి యాదవ్, వేణు, మ్యకల రాజేష్, మహేష్, రాజం, కమలాకర్, తిరుపతి, భూమయ్య, మహేష్, యువ యాదవ యూత్, సంఘం సభ్యులు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.





## గుండెపోటుతో యువకుడు మృతి..



**ఎండపల్లి, మే 25 చట్టం. :** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపల్లిలో విషాదం ఎండపల్లి మండలంలోని రాజారాంపల్లి గ్రామానికి చెందిన రెడ్డి మల్ల లక్ష్మణ్ సోమవారం ఉదయం హార్ట్ స్ట్రోక్‌తో ఆకస్మికంగా మృతి చెందాడు. యువకుడి మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుడు లక్ష్మణ్‌కు భార్యతో పాటు నాలుగేళ్ల చిన్నారి కూతురు ఉన్నారు. కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్థులు ఆయన మృతిపట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. లక్ష్మణ్ గ్రామంలో అందరితో కలిసి మెలసి ఉండే స్వభావం కలిగిన వ్యక్తిగా పేరొందాడు. ఎవరితోనైనా స్నేహపూర్వకంగా మెలిగే ఆయన అకాల మరణం గ్రామస్థులను కలచివేసింది. మృతదేహాన్ని సందర్శించిన బంధువులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

## నాలుగోసారి పెరిగిన పెట్రో ధరలు

**మొదటి పేజి తరువాయి..**

పెట్రోల్‌పై రూ.2.61, డీజిల్‌పై రూ.2.71 పెంచినట్లు వెల్లడించాయి. ఈ సవరించిన ధరలు సోమవారం నుంచి దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చాయి. ముఖ్యంగా గత పది రోజుల వ్యవధిలో ఇది నాలుగోసారి ఇంధన ధరలు పెరగడం గమనించదగ్గ విషయం. వరుస ధరల పెరుగుదలతో ఇప్పటికే ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు ఈ తాజా పెంపు మరింత భారంగా మారింది. గత పది రోజుల్లోనే పెట్రోల్, డీజిల్ ధరలు కలిపి లీటరుకు సుమారు రూ.8 వరకు పెరిగినట్లు అంచనా. తాజా పెంపుతో ఢిల్లీలో పెట్రోల్ ధర లీటరుకు రూ.102.12, డీజిల్ రూ.95.20కు చేరింది. హైదరాబాద్‌లో పెట్రోల్ రూ.115.58, డీజిల్ రూ.103.74గా నమోదవగా, విజయవాడలో పెట్రోల్ ధర రూ.117.19, డీజిల్ రూ.104.88కు పెరిగింది. ఇంధన ధరల పెరుగుదలకు ప్రధాన కారణంగా అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరల పెరుగుదలని నిపుణులు పేర్కొంటున్నారు. పశ్చిమాసియా ప్రాంతంలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు, చమురు సరఫరాపై నెలకొన్న అనిశ్చితి కారణంగా గ్లోబల్ మార్కెట్‌లో క్రూడ్ ఆయిల్ ధరలు ఎగబాకుతున్నాయి. ఈ ప్రభావాన్ని చమురు మార్కెటింగ్ సంస్థలు నేరుగా వినియోగదారులపై మోపుతున్నాయని విశ్లేషకులు అంటున్నారు. ఇంధన ధరల పెరుగుదల ప్రభావం కేవలం వాహనదారులకే పరిమితం కాకుండా రవాణా ఖర్చులు, నిత్యావసర సరుకుల ధరలపై కూడా పడే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. అంతర్జాతీయ పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారితే భవిష్యత్తులో కూడా ఇంధన ధరలు పెరిగే అవకాశాలు ఉన్నాయని భావిస్తున్నారు.

# కరీంనగర్ జిల్లా కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

- **తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం లోపే నగరంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి.**
- **ఉద్యమాలకు ఖిల్లా అయిన కరీంనగర్ జిల్లాలో కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహం లేకపోవడం దురదృష్టకరం.**
- **గుంజపడుగు హరిప్రసాద్**
- **తెలంగాణ రక్షణ సేన కరీంనగర్ బాధ్యులు ;**



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా/మే 25 ,(చట్టం బ్యూరో) :** ఉద్యమాలకు ఖిల్లా అయినా కరీంనగర్ జిల్లా కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహం లేకపోవడం సిగ్గుచేటని ఈరోజు తెలంగాణ రక్షణ సేన కరీంనగర్ బాధ్యులు గుంజపడుగు హరిప్రసాద్ ఆద్వర్యంలో నగర పాలక సంస్థ కార్యాలయాన్ని ముట్టడించాడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రక్షణ సేన ౧=ా కరీంనగర్ బాధ్యులు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ కరీంనగర్ నగరంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఎర్పాటు చెయ్యాలని వారు డిమాండ్ చేశారు. వచ్చే జూన్ రెండవ తేదీన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నైనా కరీంనగర్ నగరంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఎర్పాటు చెయ్యాలని తెలంగాణ రక్షణ సేన ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది. గతంలో తెలంగాణ ఉద్యమకారులు కరీంనగర్ నగరంలో ఏర్పాటు చేసుకున్న తెలంగాణ తల్లి విగ్రహాన్ని జంక్షన్ అభివృద్ధి పేరుతో తొలగించిన నగరపాలక సంస్థ అధికారులు మళ్లీ ఆ విగ్రహాన్ని ఇప్పటి వరకు ప్రతిష్టించే ప్రయాణం చెయ్యలేదు. తొలగించిన విగ్రహం అసలు ఎక్కడుందో కూడ చెప్పడం లేదు. అ విగ్రహం ఉందో లేదో లేక దాన్ని అమ్ముకున్నారు అని కూడ వార్తలు వచ్చాయి. కానీ ఇప్పటివరకు విగ్రహం ఎక్కడ ఉందో తెలుపకుండా నగర పాలక సంస్థ అధికారులు దాచిపెడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చి కూడ రెండున్నర సంవత్సరాలు కావస్తున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడ కరీంనగర్ నగరంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చెయ్యాలనే సోయి లేకుండా పోయింది. తెలంగాణ తల్లి విగ్రహం మన సంస్కృతి సంప్రదాయానికి ప్రతీక అలాంటి తెలంగాణ తల్లి విగ్రహాన్ని పునప్రతిష్ఠ చేస్తాలేరు అంటేనే ఈ పాలకులకు మన సంస్కృతి మీద ఎంతటి నిర్లక్ష్యం ఉందో అర్ధం అవుతుంది. తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర ప్రతిజ్ఞ తీసుకొన్న తర్వాతనే మనం ఎన్నో ఉద్యమ కార్యక్రమాలలో మమేకమైమ పరిస్థితిని మనం చూసినాము. అంతటి తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిన తెలంగాణ తల్లి విగ్రహం కరీంనగర్ జిల్లా కేంద్రంలో లేకపోవడం సిగ్గుచేటైన అయిన విషయం. నగరపాలక సంస్థ అధికారులు జంక్షన్ అభివృద్ధి పేరుతో తొలగించిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఇప్పుడు వచ్చే జూన్ రెండవ తేదీన జరుపుకునే రాష్ట్ర ఆవిర్భావ వేడుకల కంటే ముందే కరీంనగర్ నగరంలో ఏర్పాటు చేయాలని డిమాండ్ తో తెలంగాణ రక్షణ సేన ఆద్వర్యంలో ఈరోజు నగరపాలక సంస్థ కార్యాలయాన్ని ముట్టడి చేసి మా యొక్క నిరసనను పాలకులకు తెలియజేయడం జరిగింది. భవిష్యత్తులో వారు కనక తెలంగాణ తల్లి విగ్రహాన్ని కరీంనగర్ నగరంలో ఏర్పాటు చేయకపోతే ఉద్యమాన్ని మరింతగా బలోపేతం చేసి ప్రభుత్వానికి కరీంనగర్ జిల్లా ఉద్యమకారుల శక్తి ఎమిటో తెలియజేస్తామని టిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ బాధ్యులు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మ్యాకల తిరుపతి, మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలు అంకం శివరాణి, అదివాసి విభాగం జిల్లా అధ్యక్షుడు కుతాడి శ్రీనివాస్, జిల్లా సీనియర్ నాయకులు రంగరవేణి లక్ష్మణ్, చంటి శ్రీనివాస్, బుడిగె పర్శారం గౌడ్, పిన్నింటి సంగీత రెడ్డి, జంగ అపర్ణ, కంతాల రోజారెడ్డి, కొలిపాక గౌతమి, కుసుంబా మంజుల, అసియా సుల్తానా, వీణ హుస్సేన్, గర్శకుర్తి విద్యాసాగర్, బానాల కుమారస్వామి, వీణ రజీ, బసవేణి రాజేందర్, పుసాల పవన్, రంగరవేణి అకాష్, మడిపెల్లి వినీత్, పూసాల రణధీర్, ఉంలేగుల నరేష్, సిపెల్లి వెంకటేష్, గువ్వ శ్రీనివాస్, ద్యావేర మహేష్, కొత్తపల్లి తిరుపతి, కొరిమి పద్మ, గాజుల నవ్య, కుతాడి రజిత, ఐలా ప్రసన్న, పల్లె శారద, గుంజపడుగు పవన్ కుమార్, ద్యావ శారద, గాజర్ల కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# అంతా నా ఇష్టం అంటున్న ఏసిపి తిరుపతిరావు

- **కనీసం కన్నెత్తి చూడని ప్లానింగ్ సెక్రెటరీ రాజేష్**
- **లంచాల మత్తులో టౌన్ ప్లానింగ్ అధికారులు**
- **జీవీఎంసీ 42వ వార్డులో భారీ అక్రమ నిర్మాణం**
- **సెలవులో ప్లానింగ్ సెక్రటరీ.. ఇన్‌చార్జి బాధ్యతల్లో రాజేష్**
- **పోలాక్స్ స్కూల్ పక్కనే ఐదో అంతస్తు నిర్మాణం.. అధికారుల మౌనం పై అనుమానాలు**

విశాఖపట్నం నగరంలోని జీవీఎంసీ 42వ వార్డు రైల్వే న్యూ కాలనీలో భారీ అక్రమ నిర్మాణం కొనసాగుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. పోలాక్స్ స్కూల్ సమీపంలో నిర్మాణంలో ఉన్న ఈ భవనానికి స్టిల్ట్ ం గ్రౌండ్ ం మూడు అంతస్తులకే అనుమతి తీసుకున్నప్పటికీ, ప్రస్తుతం ఐదో అంతస్తు వరకు అక్రమంగా నిర్మాణ పనులు సాగుతున్నాయని సమాచారం.

స్థానికుల ప్రకారం, నిర్మాణ నిబంధనలను పూర్తిగా ఉల్లంఘిస్తూ అదనపు అంతస్తులు వేస్తున్నా సంబంధిత అధికారులు చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా అనుమతులకు విరుద్ధంగా నిర్మాణం జరుగుతున్నా ఇప్పటివరకు ఎటువంటి కఠిన చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.

ఈ వ్యవహారంలో 236 సర్కిల్ ప్లానింగ్ సెక్రటరీ స్వప్న సెలవుపై వెళ్లగా, ప్రస్తుతం రాజేష్ అనే అధికారికి ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించినట్టు తెలిసింది. అయితే అక్రమ నిర్మాణం వేగంగా కొనసాగుతున్న సమయంలో అధికారుల నిర్లక్ష్యం ఎందుకు అన్న ప్రశ్న స్థానికుల్లో వ్యక్తమవుతోంది.

పాఠశాల సమీపంలో భారీ నిర్మాణం జరుగుతుండటంతో విద్యార్థుల భద్రతపై కూడా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ట్రాఫిక్ సమస్యలు, పార్కింగ్ ఇబ్బందులు, భవిష్యత్తులో ప్రమాదాల ముప్పు వంటి అంశాలను స్థానికులు ప్రస్తావిస్తున్నారు. అనుమతించిన ప్లాన్‌కు మించి అంతస్తులు నిర్మిస్తే జీవీఎంసీ చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉన్నప్పటికీ, ఇక్కడ మాత్రం నిర్మాణం నిర్బంధం లేకుండా కొనసాగుతుండటం అధికార వ్యవస్థ పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. స్థానిక ప్రజలు వెంటనే నిర్మాణాన్ని నిలిపివేసి, అసలు అనుమతులు -- ప్రస్తుత నిర్మాణ స్థితిపై పూర్తి వివరాలు ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే బాధ్యులపై చర్యలు తీసుకుని అక్రమ అంతస్తులను కూల్చివేయాలని కోరుతున్నారు.



## వడదెబ్బపై అవగాహన



**ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం మే 24 చట్టం ప్రతినిధి :** ఈదర ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని గ్రామ ప్రజల కు విజ్ఞప్తి .. తీవ్రమైన ఎండ - వడదెబ్బల గురించి కొన్ని ఆరోగ్య అవగాహన సూచనలు. ప్రజలు ఎండ దెబ్బ తగలకుండా ఉండటం కొరకు తీసుకోవలసిన జాగ్రత్తలు ముఖ్యమైనవి 1. బయట పనులకు వెళ్ళు వారు ఉదయం 10 గంటల లోపు, సాయంత్రం నాలుగు గంటల తర్వాత పనులకు వెళ్ళవలసిందిగాను, 2.సరిపడా మంచి నీరు ద్రవాహారాలు తీసుకోవాలి, దాహం అయినా అవ్వకపోయినా వాటర్ తాగుతూనే ఉండాలి 3.బయటకు వెళ్లేటప్పుడు గొడుగు లేదా టోపీ కాళ్లకు చెప్పులు లేదా బూట్లు ధరించి వీలైనంతవరకు పలుచని లేత రంగు కాటన్ బట్టలు ధరించాలి. 4. వృద్ధులు బాలింతలు చిన్న పిల్లలు గర్భిణీ స్త్రీలు దీర్ఘకాలక వ్యాధులు ఉన్నవారు మీరు అతి జాగ్రత్తగా తీసుకోవలెను, బయటకు రాకుండా ఉండవలెను, 5.ఎవరికైనా వడదెబ్బ తగిలింది అని అనుమానం ఉంటే వెంటనే దగ్గరలో ఆరోగ్య సిబ్బంది సలహా తీసుకొని ఓఆర్ఎస్ ద్రావణాన్ని త్రాగి 108 ద్వారా గాని లేదా ఏదైనా వాహనంలో గాని దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోకి రావలసిందిగా కోరుచున్నాము వడదెబ్బలు తగిలినప్పుడు కొన్ని లక్షణాలు తెలుస్తాయి అవి ఏమనగా మైకము లేదా ము ర్ఛరావటము వికారము లేదా వాంతులు తలనొప్పి విపరీతమైన దాహం వేగవంతంగా గుండె కొట్టుకోవడం శ్వాస తీసుకోవడం, సాధారణంగా ముదురు పసుపు రంగులో మూత్ర విసర్జన జరగటం లాంటివి జరుగుతూ ఉంటాయని. ఈ లక్షణాలు గమనిస్తే పక్కనే ఎక్కడైనా నీడలో ఫ్యాను లేదా కూలర్ ఉంచి చల్లటి గుడ్డ తోటి తుడుస్తూ ప్రథమ చికిత్స చేయించి దగ్గరలో ఆరోగ్య కేంద్రానికి తీసుకు రాగలరని వైద్యాధికారి తెలిపారు.

## మల్లాపూర్, మాన్వాడ, కొత్తపేట గ్రామాల్లో కాంగ్రెస్ నూతన మండల అధ్యక్షుడు సువీన్ యాదవ్‌కు సన్మానం



**బోయిన్ పల్లి మండలం / మే 25,( చట్టం బ్యూరో) :** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన కొమ్మనబోయిన సువీన్ యాదవ్ గారికి మండలంలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ శ్రేణులు, ప్రజా ప్రతినిధులు ఘనంగా సన్మానం చేశారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గారి ఆశీస్సులతో బాధ్యతలు చేపట్టిన సువీన్ యాదవ్ మొదటిసారి మండల ఈ సందర్భంగా ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆయనకు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమాల్లో రామిడి శ్రీనివాస్, కార్పొరేటర్ నర్సింగం పాల్గొని నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉన్నత విద్యావంతుడు, నిబద్ధత కలిగిన యువ నాయకుడు సువీన్ యాదవ్ నేతృత్వంలో బోయినిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ తిరుగులేని శక్తిగా ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం సువీన్ యాదవ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి, ఎమ్మెల్యే గారికి, నిరంతరం అండగా నిలుస్తున్న కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. అందరినీ కలుపుకుంటూ మండల అభివృద్ధికి, కాంగ్రెస్ పార్టీ బపేతానికి అహర్నిశలు శ్రమిస్తానని స్పష్టం చేశారు. ఈ పర్యటనలో ఆయా గ్రామాల ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 93 బంగారు కుటుంబాలకు లబ్ధి

**ఆగిరిపల్లిలో 93 కుటుంబాలకు ఉపాధి, ఆర్థిక సహాయం**



**ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం మే 24 చట్టం ప్రతినిధి :** మండవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పి-4 (బంగారు కుటుంబం) కార్యక్రమానికి సంబంధించిన ఆగిరిపల్లి గ్రామ కమిటీ సమీక్ష సమావేశం ఎంపీడీవో అబ్దుల్ సలాం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి మండవ ఫౌండేషన్ సిఎస్ఆర్ సలహాదారు డి.వి.రావు, బెల్లం సుబ్బారావు, మండవ వెంకటేశ్వరరావు, నరేంద్ర, విశ్రాంత ఉపాధ్యాయులు రాజు, పాల్ రమేష్, సుందర్ తదితరులు హాజరయ్యారు. సమావేశంలో పి-4 కార్యక్రమం ద్వారా లబ్ధి పొందిన కుటుంబాల పరిస్థితి, అందించిన సహాయాన్ని వారు ఎలా సద్వినియోగం చేసుకుంటున్నారన్న అంశాలపై కూలంకషంగా చర్చించారు. అలాగే లబ్ధిదారులకు ఇంకా అవసరమైన సహాయంపై అభిప్రాయాలు సేకరించారు. ఇప్పటివరకు ఆగిరిపల్లి గ్రామంలో 112 మంది లబ్ధిదారుల్లో 93 కుటుంబాలకు వివిధ రూపాల్లో సహాయం అందించినట్లు ఎంపీడీవో అబ్దుల్ సలాం తెలిపారు. కార్యక్రమం ద్వారా 29 గేదెలు, 4 కుట్టు యంత్రాలు, 1 పిండి యంత్రం, 4 మెకానికల్ యూనిట్లు, 8 మేకలు--గొర్రెల యూనిట్లు, 13 ఆటోలు, 5 వస్త్ర వ్యాపార యూనిట్లు, 1 చిన్న దుకాణం, 7 కిరాణా దుకాణాలు ఏర్పాటు చేయడంతో పాటు 8 మందికి పాఠశాల, కళాశాల ఫీజులు అందించినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమంలో భాగంగా 16 మందికి డ్రైవింగ్ శిక్షణ ఇచ్చి లైసెన్సులు ఇప్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలోని పేద కుటుంబాలకు స్థిరమైన ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యమని సమావేశంలో వెల్లడించారు. అలాగే ఆగిరిపల్లి గ్రామంలోని బంగారు కుటుంబ సభ్యులకు నిరంతరం సహాయ సహకారాలు అందిస్తున్న మండవ ఫౌండేషన్, నూజివీడు సీడ్స్ అధినేత మండవ ప్రభాకర్ రావు, ఆశాప్రియ దంపతులకు సమావేశంలో ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షిస్తూ సమావేశాన్ని ముగించి నట్లు డివి రావు తెలిపారు.

## ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను ప్రారంభించిన సర్పంచ్ జీరెడ్డి మహేందర్ రెడ్డి





**వెలుగటూర్, మే 25 (చట్టం):** జగిత్యాల జిల్లా ఎండపల్లిమండలంలోని కొత్తపేట గ్రామంలో నిర్వహించిన ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను గ్రామ సర్పంచ్ జీరెడ్డి మహేందర్ రెడ్డి గ్రామ క్రీడాకారులు, గ్రామస్తులతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జీ రెడ్డి మహేందర్ రెడ్డి, మాట్లాడుతూ గ్రామంలో క్రీడా పోటీలు నిర్వహించడం శుభ పరిణామమని అన్నారు. ఈ క్రీడల ద్వారా మానసిక, శారీరక దృఢత్వంతో పాటు మంచి స్నేహభావం పెరుగుతుందని, అలాగే సామాజిక సేవా భావాలు అలవడతాయని తెలిపారు. ఈ పోటీలు నేటి నుంచి మూడు రోజుల పాటు గ్రామంలో అట్టహాసంగా కొనసాగుతాయని తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన మొదటి , రెండో స్థానంలో నిలిచిన విజేతలకు 5000,3000 బహుమతులు అందజేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గోపాల్ రావు,వార్డు సభ్యులు, శ్యామల, స్వప్న,రమేష్, రవి, రాయమల్లు, బక్కయ్య, యాదగిరి,మాజీ సర్పంచ్ రాజేశం, మాజీ ఉప సర్పంచ్ భూమయ్య,గ్రామ క్రీడాకారులు, , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘం భవనం ప్రారంభం



**బోయిన్ పల్లి మండలం /మే 25,( చట్టం బ్యూరో) :** బోయిన్ పల్లి మండలం లోని బూరుగు పల్లి గ్రామం లో మహిళా సంఘం నూతన భవనం ను గ్రామ సర్పంచ్ పెంచాల సౌమ్య మహేష్, ఉపసర్పంచ్ కల్లేపల్లి చంద్రయ్య ఆధ్వర్యం లో ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పెంచాల సౌమ్య మహేష్,ఉపసర్పంచ్ కల్లేపల్లి చంద్రయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం త్వరిత గతిన భవన నిర్మాణం కు నిధులు మంజూరి చేసి ప్రారంభించడం సంతోషం అని పేర్కొన్నారు.గ్రామ అభివృద్ధి కి సహకారం అందిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు, వివో అధికారులు, గ్రామంలోని ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## మొక్కజొన్న కొనాలంటే రైతుల ధర్నా

- **20 రోజులు గడుస్తున్న కొనుగోలు వోసేస్తారు యంత్రాంగం**
- **రైతులకు సంఘీభావం తెలిపిన దావసంత, జీవన్ రెడ్డి**





**రాయికల్ మే, 25 చట్టం :** రాయికల్ పట్టణంలో మొక్కజొన్న కొనుగోలు చేయడం లేదని ఆగ్రహించిన రైతులు సోమవారం శివాజీ విగ్రహం వద్ద రోడ్డెక్కి ధర్నా నిర్వహించారు. రాయికల్ జగిత్యాల ప్రధాన రహదారిపై రైతులు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించి వాహనాలను స్తంభింపజేశారు. ఈ ధర్నాకు మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత, ఎక్స్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కజొన్న కొనుగోలు గత 20 రోజుల నుండి చేయడం లేదని వారాల కొద్ది కేంద్రల వద్ద రైతులు పడి కాపులు కాస్తున్నారని లారీలు రావడంలేదని అనేక తిప్పలు రైతులు పడుతున్నామని వాటిని భరించలేక రైతులు రోడ్డెక్కారని వాపోయారు. ప్రభుత్వం జిల్లా ఉన్నత అధికారులు స్పందించి వెంటనే సమస్యను పరిష్కారం చేయాలని వారు డిమాండ్ చేశారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల వద్ద ఇలాగే ఉంటే పెద్ద ఎత్తున ఆందోళనలకు శ్రీకారం చుట్టి రోడ్డుపై వంట వారితో నిరసన తెలుపుతామని హెచ్చరించారు. స్థానిక ఎస్సై సుధీర్, ఆర్ ఐ పద్మజ సంఘటన స్థలానికి చేరుకొని లారీలను వెంటనే తెప్పించి కొనుగోలు మొదలు పెడతామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో రైతులు ప్రజలు టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇశాన్వీ నుంచి బయటకు వచ్చాం

**నోటీసులపై 27న వివరణ ఇస్తాం**

**విజయవాడ ఎంపి కేశినేని చిన్ని**

విజయవాడ,మే25 : ఇశాన్వీ, కేశినేని డెవలపర్స్ సనీస్థలు కలిసి చేసిన రియల్ ఎస్టేట్ సంస్థకు ఈడీ అధికారుల నుంచి ఓ నోటీసు వచ్చిందని విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) తెలిపారు. ఆ కంపెనీకి వచ్చిన నోటీసుపై ఈనెల 27వ తేదీన వివరణ ఇస్తామని పేర్కొన్నారు. పక్క పక్క సైట్లు ఉండటంతో రాజ్ కసిరెడ్డికి సంబంధించిన ఇశాన్వీ సంస్థతో 2021లో రియల్ ఎస్టేట్ చేసేందుకు ప్రైడ్ ఇన్‌ఫ్రా సంస్థ ఏర్పాటు చేశామని ప్రస్తావించారు. ఆ సంస్థ ద్వారా రూ.35 లక్షల లావాదేవీలు జరిగాయని తెలిపారు. సోమవారం విజయవాడలో కేశినేని శివనాథ్ మీడియాతో మాట్లాడారు. రాజ్ కసిరెడ్డి సంగతి తెలిశాక 2022లోనే.. ఆ కంపెనీ నుంచి బయటకు వచ్చేశామని కేశినేని శివనాథ్ స్పష్టం చేశారు. ఆ లావాదేవీకి సంబంధించే ఈడీ అధికారులు సమాధానం కోరుతూ నోటీసు పంపించారని వెల్లడించారు. ఆర్కిటెక్ ఫీజు కోసం చేసిన రూ.35లక్షల ట్రాన్సాక్షన్ తప్ప ఇంకేమి జరగలేదని ఈడీ అధికారులకు చెబుతామని తెలిపారు.


## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్



**కూకట్ పల్లి, మే 25 (చట్టం) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ టిపిసిసి ఉపాధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ సచివాలయంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు .బండి రమేష్ ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం కమ్మ కార్పొరేషన్ చైర్మన్ గా నియమించింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ముఖ్యమంత్రిని కలిసిన రమేష్ ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. ముందుగా రమేష్ సీఎం రేవంత్ కి పూల బొకే ఇచ్చి శాలువా కప్పి సన్మానించారు. తనపై విశ్వాసముంచి కార్పొరేషన్ చైర్మన్ గా తనను నియమించినందుకు సీఎం కి రమేష్ కృతజ్ఞతలు తెలియజేశారు. సీఎం రేవంత్ రమేష్ ను అభినందించారు. రాష్ట్రంలోని కమ్మసంఘాలన్నింటిని ఏక తాటిపైకి తీసుకువచ్చి రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధిలో భాగస్వామ్యం చేయాలని ఈ సందర్భంగా సీఎం సూచించారు. ఇచ్చిన పదవికి గౌరవం పెరిగేలా వన్నె తెచ్చేలా వ్యవహరించాలని కార్పొరేషన్ ద్వారా సంఘంలోని పేదల అభివృద్ధికి వారిలో రాజకీయ చైతన్యం తెచ్చేందుకు కృషి చేయాలన్నారు. పేద ప్రజల అభివృద్ధికి సంక్షేమానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు అటు కార్యకర్తలను ఇటు కార్పొరేషన్ కు చెందిన ఆయాసంఘాలను, సభ్యులను సమన్వయం చేస్తూ ముందుకెళ్లాలని సీఎం సూచించినట్లు రమేష్ కి ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో కమ్మ కార్పొరేషన్ డిప్యూటీ చైర్మన్ పరుచూరి మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీఐ దరఖాస్తులను నిర్లక్ష్యం చేస్తే జరిమాన

**ఆర్టీఐ అధ్యక్షులు ఎ.రవీందర్**




**కొడిమ్యాల, మే 25 (చట్టం) :** భారతదేశంలో ప్రజలకు ప్రభుత్వ సమాచారాన్ని పొందే హక్కును కల్పించిన సమాచార హక్కు చట్టం-2005 లోని సెక్షన్ 20 ప్రభుత్వ అధికారులపై జవాబుదారీ తనం పెంచడంలో కీలకపాత్ర పోషిస్తుందని ఆర్టీఐ యాక్టివిటీస్, ఆర్టీఐ అవేర్నెస్ సొసైటీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు అక్కపెల్లి రవీందర్ అన్నారు. ఆర్టీఐ దరఖాస్తులను స్వీకరించకపోవడం, చట్ట ప్రకారం సరైన కారణం లేకుండా దరఖాస్తుదారులకు సరైన సమాచారం, సరైన సమయంలో ఇవ్వని ప్రజా సమాచార అధికారులపై సమాచార కమిషన్ జరిమానా విధించే అధికారం కల్గి ఉందన్నారు. సెక్షన్ 20 అమలులో భాగంగా ప్రభుత్వ శాఖల పనితీరులో పారదర్శకత పెరిగిందని, ప్రజలకు సమాచారం అందించడంలో నిర్లక్ష్యం చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవనే అవగాహన అధికారుల్లో పెరిగిందని అన్నారు.

## పర్వతాపూర్ సమాధుల బాధితుల సంబరాలు...

**సిఎం,రేవంత్ రెడ్డి,హైడ్రా కమీషనర్ రంగనాథ్ కృతజ్ఞతలు తెలిపిన బాధితులు**



**మేడిపల్లి మే 25 (చట్టం) :** మేడిపల్లి మండల పరిధిలోని పర్వతాపూర్ లో క్రిస్టియన్,ముస్లిం సమాధులాన్ని అక్రమార్కుల చెర నుంచి హైడ్రా కాపాడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా క్రిస్టియన్,ముస్లింలు ఆదివారం మిఠాయిలు పంచుకొని సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు,డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ కు క్రిస్టియన్ ముస్లిం బాధితులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా బాధితుల పక్షాన మజర్,చార్లెస్, థామస్ రెడ్డిలు మాట్లాడుతూ గత ముప్పై అయిదేళ్ల క్రితం క్రిస్టియన్ ముస్లిం సమాధుల కోసం పర్వతాపూర్ లో సీలింగ్ భూమిలో కేటాయించిన స్థలంపై అక్రమార్కుల కన్నుపడి సమాధులని కూడా చూడకుండా కబ్జా చేసి అమ్మి సొమ్ము చేసుకున్నారని, సమాధుల స్థలాన్ని కాపాడుకోవడానికి ధర్నాలు,వంద రోజులకు పైగా నిరవధిక నిరాహార దీక్షలు,వంటావార్పు,వివిధ పార్టీల నాయకులను,ప్రజా ప్రతినిధులను, ప్రభుత్వ అధికారులను, లోకాయుక్త,మానవ హక్కుల కమిషన్ కలిశామని చెప్పారు. చివరికి హైడ్రాను సంప్రదించడంతో వారు పారదర్శకంగా సర్వే నిర్వహించి ఇది ప్రభుత్వ భూమి అని తెలిసి అక్రమ నిర్మాణాలను తొలగించి అక్రమార్కుల చెర నుండి విడిపించారని,కొన్ని ఇంకా కొన్ని అడ్డంకులు సృష్టిస్తున్నారని అవికూడా తొలగిపోయి త్వరలోనే మాకు ఆ భూమిని సమాధుల కోసం కేటాయిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో విజయ్ సుందర్, రాజు,బి.ప్రతాప్ రెడ్డి,బాల్ రెడ్డి, రాజశేఖర్,లావన్ రెడ్డి,అవినాష్ రెడ్డి, ఏ.దేవదానం,ఈ సామ్యూల్,షేక్ జమీల్,జాకీర్ భాయ్,మహమ్మద్ బాయ్,కరీం,షారుఖ్ ఖాన్,అన్సారీ చాచా తదితరులు పాల్గొన్నారు.

## యర్రావారిపాలెం మండలంలో ఏనుగుల హల్‌చల్

**మామిడి వరిపంటల ధ్వంసం**

**తిరుపతి,మే25 :** యర్రావారిపాలెం మండలంలో ఏనుగుల గుంపు హల్‌చల్ చేసింది. కూరపర్తివారిపల్లి, నెరబైలు, మడిచెరువు అటవీ సమీపంలోని మామిడి తోటలు, టెంకాయ, వరి పంటలను ఏనుగులు ధ్వంసం చేశాయి. నేడు, రేపో మామిడి కాయలను మండీలకు తరలించే సమయంలో ఈ విధంగా ఏనుగులు నష్టం కలిగించడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చేతికొచ్చిన పంటను ఏనుగులు ధ్వంసం చేయడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. గడిచిన 4 నెలల కాలంలో సుమారు 60? వరకు అన్ని పంటలను ఏనుగులు ధ్వంసం చేశాయి.

# కూకట్ పల్లి నియోజకవర్గాన్ని వేలకోట్ల రూపాయలతో అభివృద్ధి చేశాం






- కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి కుంటుపడింది
- అబద్ధపు హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసింది
- బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే 24 గంటలు మంచినీరు అందిస్తాం
- బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్ పల్లి, మే 25 (చట్టం) :** సోమవారం కూకట్ పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం ఎన్ కే ఎన్ ఆర్ గార్డెన్స్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. ముందుగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆనాటి మంత్రిగా కేటీఆర్ కూకట్ పల్లి నియోజకవర్గాన్ని వేలకోట్ల రూపాయలతో అభివృద్ధి చేశారని, బాలానగర్, జేఎన్టీయూ, కైతలాపూర్ ఫ్లై ఓవర్ నిర్మాణం, అండర్పాస్ బ్రిడ్జ్ లు, మంచినీటికి ఇబ్బంది లేకుండా వాటర్ ట్యాంకులు, ఎస్టీపి ప్లాంట్లు, నూతన డ్రైనేజ్ వ్యవస్థ ఎక్కడికక్కడ ఓపెన్ జిమ్ములు, పార్కులు, ఇలా చెప్పుకుంటూ పోతే వేల కోట్ల రూపాయల అభివృద్ధి చేశామని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఒక్క అభివృద్ధి పని కూడా ముందుకు వెళ్లలేదని ఇంకా సిగ్గు లేకుండా బాలానగర్ ఫ్లైఓవర్, కైతలాపూర్ ఫ్లై ఓవర్లు మేము నిర్మించామని చెప్పడం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు. ఆనాడు నిధులు కొరత లేకుండా నెలకి 30 కోట్లు వరకు మంజూరు చేసేవారని కానీ నేడు రెండున్నర సంవత్సరాలు గడిచినా కూడా 25 కోట్లు కూడా నిధులు మంజూరు కావడం లేదని, దీంతో ఏమీ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆవేదన వ్యక్తం చేశారు. అబద్దపు హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. అనంతరం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్ కు సంబంధించి ఓట్లు తొలగింపు ప్రక్రియలో అవకతవకలకు సంబంధించి ప్రజలకు అర్థమయ్యేటట్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఓటు మీ హక్కు అంటూ ప్రజలకు ఓటు యొక్క ఆవశ్యకత వివరిస్తూ ఇంటికి ఎస్ఐఆర్ నమోదుకు సంబంధించి సంబంధిత అధికారి వచ్చినప్పుడు ఏ విధంగా వారికి వివరించాలి అన్నది కేటీఆర్ ప్రజలకు వివరించారు. అలాగే గతంలో కూకట్ పల్లి నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకున్నామని, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నాయకత్వంలో కార్యకర్తలు సైనికుల్లాగా పని చేస్తూ రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీ స్థానం మాధవరం కృష్ణారావు కి ఇచ్చారని, భవిష్యత్తులో కూడా లక్ష మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కూకట్ పల్లి నియోజకవర్గ కార్పొరేటర్లు అందరూ ఒకే తాటిపై ఉండి ముందుకు వెళ్లడం ఆదర్శంగా తీసుకోవాలని, కష్ట కాలంలో పార్టీకి అండగా ఉండే వారిని పార్టీ ఎప్పుడూ గుర్తిస్తుందని, భవిష్యత్తులో బిఆర్ఎస్ పార్టీ కచ్చితంగా అధికారంలోకి వస్తుందని, ఏ ఒక్క కార్యకర్తను కూడా ఇకమీదట వదిలిపెట్టేది లేదని వారందరినీ ఆదుకునే బాధ్యత బిఆర్ఎస్ పార్టీ తీసుకుంటుందని ప్రకటించారు. ఎవరైతే కష్టపడతారో, ప్రజల్లో ఉంటా రో వారికి కార్పొరేటర్ టికెట్టు కచ్చితంగా వస్తుందని భరోసా ఇచ్చారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే 24 గంటలు విద్యుత్ ఏ విధంగా ఇచ్చాము.. 24 గంటలు మంచినీరు ఇచ్చే బాధ్యత కచ్చితంగా తీసుకుంటామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ నగరంలో ఒక్క ఇందిరమ్మ ఇల్లు అయిన నిర్మించిందా అని ప్రశ్నించారు. ఒకవేళ నిర్మించినట్టు చూపిస్తే తాను రాజకీయ సన్యాసం తీసుకుంటానని సవాలు విసిరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వివేక్, ఎమ్మెల్సీలు నవీన్ కుమార్, శంబిపూర్ రాజు, గజ్జల నాగేష్, రాగిడి లక్ష్మారెడ్డి, కూకట్ పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరా, నియోజకవర్గ మాజీ కార్పొరేటర్లు ముద్దం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, జూపల్లి సత్యనారాయణ, మందడి శ్రీనివాసరావు, పగుడాల శిరీష బాబురావు, పగుడాల బాబురావు, తూము శ్రావణ్ కుమార్, సబియా గౌసుద్దీన్, మహేశ్వరి శ్రీహరి, మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ గౌసుద్దీన్, డివిజన్ అధ్యక్షులు, సెక్రెటరీలు, మహిళా నాయకులు, కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఒక క్వింట బియ్యం వితరణ

**అనంతరం నిత్యవసర వస్తువులకు రూ 2600 అందజేత.**



**మహబూబాబాద్ జిల్లా చట్టం న్యూస్/కేసముద్రం :** కాట్రపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి ఒక క్వింటల్ బియ్యం రూ 2600 రూపాయలు నగదును టీపీసీసీ సభ్యులు గుగులోత్ దశ్రు నాయక్ చేతుల మీదుగా అందించిన కాట్రపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇటీవలే గత వారం రోజుల క్రితం కాట్రపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన దైత సాంబయ్య అనే ఎస్సీ దళిత నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి అతను రోజు వారీగా సెంట్రింగ్ కూలి పని చేస్తూ తన కుటుంబాన్ని పోషించుకుంటూ జీవిస్తూ గత ఐదు రోజుల క్రితం వడదెబ్బకు ఎండ తీవ్రతకు తట్టుకోలేక అకాలంగా మృతి చెందగా వారి మరణానికి చింతిస్తూ సోమవారం కాట్రపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆర్థిక సహాయంతో వారి కుటుంబానికి ఒక క్వింటా బియ్యం,రూ 2600 నగదును అందజేసి వారి చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ తక్షణమే వడదెబ్బతో అకాలంగా మృతి చెందిన సాంబయ్య కుటుంబాన్ని ప్రభుత్వమే అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరుకుంటూ సంబంధిత అధికారులు ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని మనవి చేస్తూ వారి కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని వారు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరికొండ మల్లయ్య,గ్రామ ఉపసర్పంచ్ చాగంటి యాదగిరి,ఎస్సీ కాలనీ 1వ వార్డు సభ్యులు జల్లే మహేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు జల్లే యాకాంబరం, ఉప అధ్యక్షులు పుట్ట ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బారాజు శ్రీనివాస్, బోదాసు చంద్రయ్య, అడపా రవీందర్, సిరికొండ వెంకన్న,కాణిపాక లక్ష్మయ్య, జల్లే సుధాకర్,ఎడెల్లి దేవరాజు, యువ నాయకులు మారగొని రాజేష్,బాధావత్ నరేష్,పోలే పాక రమేష్, రాజు,దళిత సారయ్య తదితరులు పాల్గొని వారి చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటిస్తూ నివాళులర్పించారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వార్డు సభ్యుల సమస్యలను పరిష్కరించాలి

**తెలంగాణ రాష్ట్ర వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్**



ఉమ్మడి కరీంనగర్ జిల్లా/ మే 25 ,(చట్టం బ్యూరో) తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వార్డు సభ్యుల సమస్యలను తెలంగాణ రాష్ట్ర నూతన గ్రామ పంచాయతీ ట్రిబ్యునల్ బోర్డు దృష్టి సారించాలని వేముల వాడ కేంద్రంలో వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ విలేకరులతో మాట్లాడుతూ తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీ పరిధిలలో గ్రామాభివృద్ధికి నిరంతరం విశేషంగా కృషి చేస్తున్న వార్డు సభ్యుల సమస్యలపై ప్రత్యేక రూపకల్పన నిర్వహించాలని ప్రభుత్వాన్ని నూతన ట్రిబ్యునల్ బోర్డును కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వార్డు సభ్యులకు ఎటువంటి వేతనాలు లేక ఇబ్బందులకు గురవుతున్నారని వ్యక్తిగతంగా వారు అనేక రకాల ఖర్చులు భరిస్తూ ముందుకు వెళుతున్నారని వారి సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. భారతదేశంలో నాలుగు రాష్ట్రాలలో కనీస వేతనం అమలవుతుంది అని దానిని మన రాష్ట్రంలో కూడా అమలు చేసి వార్డు సభ్యుల సంక్షేమానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట రాష్ట్ర గౌరవ సలహాదారు గడప కోటేష్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి చంద్రగిరి వెంకటేష్, రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల సాంబయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం సింహాచలం.





ఛత్తీస్‌గఢ్ హైకోర్టు గౌరవ ప్రధాన న్యాయమూర్తి (Chief Justice) జస్టిస్ రమేష్ సిన్హా తమ కుటుంబ సభ్యులతో కలిసి విశాఖపట్నంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానాన్ని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన గౌరవ ప్రధాన న్యాయమూర్తి కి సింహాచలం దేవస్థానం కార్యనిర్వహణాధికారి జె. వెంకట్రావు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. అనంతరం జస్టిస్ రమేష్ సిన్హా ఆలయ సాంప్రదాయం ప్రకారం, అత్యంత మహిమాన్వితమైనదిగా ప్రసిద్ధి చెందిన కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు. ఆ తర్వాత స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం ఆలయ మండపంలో వేద పండితులు గౌరవ ప్రధాన న్యాయమూర్తి కి మరియు వారి కుటుంబ సభ్యులకు మంత్రోచ్ఛారణలతో వేద ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ జె. వెంకట్రావు జస్టిస్ రమేష్ సిన్హా ని స్వామివారి శేష వస్త్రంతో ఘనంగా సత్కరించి, స్వామివారి పవిత్ర ప్రసాదాలను మరియు జ్ఞాపికగా స్వామివారి దివ్య సుందర రూప చిత్రపటాన్ని బహుకరించారు.

## పంచాయతీ కార్యదర్శులకు బదిలీల కౌన్సెలింగ్

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా/ మే 25 ,(చట్టం బ్యూరో) :** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సాధారణ బదిలీలో భాగంగా జిల్లాలోని 77 మంది పంచాయతీ కార్యదర్శులకు బదిలీల కౌన్సెలింగ్ సోమవారం నిర్వహించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమక్షంలో జిల్లా పంచాయతీ రాజ్ అధికారులు ప్రక్రియను చేపట్టారు. మొత్తం 77 మందికి కౌన్సెలింగ్ నిర్వహించి . వారికి నూతన గ్రామ పంచాయతీలను కేటాయించడం జరిగింది. కౌన్సెలింగ్ లో జిల్లా పంచాయతీ అధికారి షరీఫుద్దీన్ సిబ్బంది పాల్గొన్నారు.



# అంతర్జాతీయ మిస్సింగ్ చిల్డ్రన్స్ డే – అవగాహన సదస్సు





**కర్నూల్, చట్టం న్యూస్ ( 25 మే 2026):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా జడ్జి మరియు అధ్యక్షులు జి. కబర్ధి సూచనల మేరకు న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి, కోర్టు కాంపౌండ్ లో గల న్యాయ సేవా సదన్ నందు అంతర్జాతీయ మిస్సింగ్ చిల్డ్రన్స్ డే సంధర్భంగా సంభంధిత అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సు లో జడ్జి , చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ శివరామచంద్ర రావు ఐసీడీఎస్ ఉమెన్ అండ్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ విజయ మాట్లాడుతు అంతర్జాతీయ మిస్సింగ్ చిల్డ్రన్స్ డే ను ప్రతి సంవత్సరం మే 25న ప్రపంచవ్యాప్తంగా నిర్వహించబడుతుందని , కనిపించకుండా పోయిన పిల్లల సమస్యపై అవగాహన పెంచడం, పిల్లల భద్రతను బలోపేతం చేయడం మరియు బాధిత కుటుంబాలకు మద్దతు ఇవ్వడం ఈ దినోత్సవం ప్రధాన ఉద్దేశ్యం. అంతర్జాతీయ మిస్సింగ్ చిల్డ్రన్స్ డే పిల్లల రక్షణకు సంబంధించిన అత్యంత ముఖ్యమైన అంతర్జాతీయ అవగాహన దినాలలో ఒకటిగా గుర్తించబడుతోంది. ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం వేలాది మంది పిల్లలు వివిధ కారణాల వల్ల కనిపించకుండా పోతున్నారు. కొంతమంది పిల్లలు ఇంటి నుంచి తప్పిపోతుండగా, మరికొందరు కిడ్నాపింగ్, మానవ అక్రమ రవాణా, ఆన్‌లైన్ మోసాలు లేదా కుటుంబ సమస్యల కారణంగా అదృశ్యమవుతున్నారు. ఈ నేపథ్యంలో పిల్లల భద్రతపై ప్రపంచ దేశాలు మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఏర్పడింది. పిల్లలు ఏ దేశానికైనా భవిష్యత్తు. వారిని సురక్షితంగా ఉంచడం కుటుంబం, సమాజం మరియు ప్రభుత్వాల బాధ్యత. ఈ ప్రత్యేక దినం ద్వారా పిల్లల భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం ప్రధాన లక్ష్యంగా ఉంటుంది. ఈ రోజు ద్వారా: కనిపించకుండా పోయిన పిల్లల కోసం శోధన కార్యక్రమాలకు మద్దతు అందించడం, పిల్లల భద్రతపై అవగాహన పెంపొందించడం, బాధిత కుటుంబాలకు ధైర్యం ఇవ్వడం, పిల్లల రక్షణకు సంబంధించిన చట్టాలపై చర్చలు జరపడం, సమాజంలో పిల్లల భద్రతపై అవగాహన పెంచడం, ఈ దినం కేవలం ఒక జ్ఞాపక దినం మాత్రమే కాదు. ఇది పిల్లల రక్షణపై ప్రపంచవ్యాప్తంగా సమిష్టి బాధ్యతను గుర్తు చేసే రోజు. ప్రస్తుతం అనేక దేశాలు మే 25ను అంతర్జాతీయ మిస్సింగ్ చిల్డ్రన్స్ డే గా పాటిస్తూ పిల్లల రక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా పిల్లలు కనిపించకుండా పోవడానికి అనేక కారణాలు ఉన్నాయి. సమాజంలో మారుతున్న పరిస్థితులు మరియు సాంకేతికత వినియోగం ఈ సమస్యను మరింత క్లిష్టంగా మార్చాయి. బాలల అక్రమ రవాణా, అపహరణ, ఆన్‌లైన్ దోపిడీ, కుటుంబ విభేదాలు, పిల్లలపై హింస, ఇంటి నుంచి పారిపోవడం, సోషల్ మీడియా మోసాలు, అవగాహన లోపం, వీటి గురించి పూర్తిగా అవగాహన లేకపోవడం వల్ల సులభంగా మోసపోతారు. ముఖ్యంగా చిన్న వయస్సు పిల్లలు ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ ప్రమాదాలకు త్వరగా గురయ్యే అవకాశం ఉంటుంది. పిల్లల భద్రతలో తల్లిదండ్రులు మరియు కుటుంబ సభ్యుల పాత్ర అత్యంత కీలకం. పిల్లలతో స్నేహపూర్వకంగా మాట్లాడటం, వారి భావాలను అర్థం చేసుకోవడం మరియు వారికి భద్రతా పాఠాలు నేర్పడం అవసరం. తల్లిదండ్రులు పాటించాల్సిన ముఖ్యమైన సూచనలు: తెలియని వ్యక్తులతో వెళ్లకూడదని పిల్లలకు చెప్పాలి, వ్యక్తిగత సమాచారం ఎవరికీ ఇవ్వకూడదని నేర్పాలి, అత్యవసర ఫోన్ నంబర్లు గుర్తుంచుకోవాలి, పిల్లల ఆన్‌లైన్ కార్యకలాపాలు పై పర్యవేక్షణ అవసరం, సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలి, పిల్లల ప్రయాణాలపై సమాచారం తెలుసుకోవాలి, పిల్లలపై ప్రేమతో పాటు జాగ్రత్త కూడా అవసరం. అందుకే పిల్లలకు చిన్నప్పటి నుంచే భద్రతపై అవగాహన కల్పించడం ద్వారా అనేక ప్రమాదాలను నివారించవచ్చు. తెలియని వ్యక్తుల నుంచి దూరంగా ఉండాలి, ఎవరైనా అనుమానాస్పదంగా ప్రవర్తిస్తే వెంటనే పెద్దలకు చెప్పాలి, ఆన్‌లైన్‌లో వ్యక్తిగత వివరాలు భాగస్వామ్యం చేయకూడదు, తప్పిపోయినప్పుడు సహాయం ఎలా కోరాలో తెలుసుకోవాలి, సురక్షిత ప్రదేశాలను గుర్తుంచుకోవాలి, ఈ పాఠాలు పిల్లలలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయి. పిల్లల భద్రతలో పాఠశాలల పాత్ర కూడా చాలా ముఖ్యమైనది. స్కూళ్లు విద్యార్థుల భద్రతకు సంబంధించిన స్పష్టమైన విధానాలు అమలు చేయాలి. సురక్షిత రవాణా, విజిటర్ నియంత్రణ, హాజరు పర్యవేక్షణ, పిల్లల భద్రతపై అవగాహన కార్యక్రమాలు, పిల్లలు భద్రంగా ఉన్నప్పుడు మాత్రమే వారు విద్యపై పూర్తిగా దృష్టి పెట్టగలరు.

ఈ రోజు ప్రతి పిల్లవాడి భద్రత అత్యంత ముఖ్యమైనది. పిల్లలను కేవలం కుటుంబం మాత్రమే కాదు, మొత్తం సమాజం రక్షించాలి. అవగాహన, జాగ్రత్తలు మరియు సమిష్టి చర్యల ద్వారా పిల్లలకు సురక్షితమైన భవిష్యత్తు అందించవచ్చు. ప్రతి చిన్న జాగ్రత్త కూడా ఒక పిల్లవాడి జీవితాన్ని కాపాడగలదు. ఈ రోజు ద్వారా పిల్లల భద్రతపై ప్రపంచవ్యాప్తంగా చైతన్యం పెరుగుతోంది. పిల్లలు సురక్షితంగా ఉండే సమాజం నిర్మించడం మనందరి బాధ్యత. ప్రతి పిల్లవాడి చిరునవ్వు సురక్షిత భవిష్యత్తుకు సంకేతం. పిల్లల రక్షణ కోసం మనమంతా కలిసి ముందుకు సాగుదాం.

తప్పిపోయిన పిల్లల కోసం న్యాయ సేవలు ఎప్పుడు అందుబాటులో ఉన్నాయని, పోలీసులు, పీఎల్‌వీలు అందుబాటులో ఉంటారని, అవసరమైన పిల్లలు లేదా తల్లిదండ్రులు తప్పిపోయిన పిల్లల విషయాలలో అవసరమైన న్యాయ సహాయం లేదా సలహా కోసం పీఎల్‌వీల సేవలను పొందవచ్చని తెలిపారు. పిల్లల హక్కులపై, అలాగే తప్పిపోయిన పిల్లల గురించి పోలీస్, విద్యా శాఖ, శిశు సంక్షేమ శాఖ మరియు కార్మిక శాఖలు కలిసి అవగాహన కార్యక్రమాన్ని ఈ రోజు నిర్వహించారు. తప్పిపోయిన పిల్లలను గుర్తించడం, కుటుంబానికి అప్పగించడం లేదా పిల్లలను సరైన సంస్థలో పునరావాసం కల్పించడం కోసం కృషి చేయాలని తెలియజేసారు. తప్పిపోయిన పిల్లల ప్రయోజనం కోసం పనిచేస్తున్న ఎన్జీఓలు, తప్పిపోయిన పిల్లలను గుర్తించడంలో, తల్లిదండ్రులకు అప్పగించడంలో లేదా తగిన గృహంలో చేర్చడంలో, అలాగే తప్పిపోయిన పిల్లల కేసులలో వారి సహాయం అందించడంలో చురుకుగా పాల్గొనాలి అన్నారు. తప్పిపోయిన పిల్లలు లేదా ఆచూకీ తెలియని పిల్లల విషయంలో అవసరమైన విధంగా తప్పిపోయిన పిల్లలకు లేదా వారి తల్లిదండ్రులకు అవసరమైన న్యాయ సహాయాన్ని అందిస్తామని తెలిపారు. అంతేకాకుండా ఉమ్మడి జిల్లాల మిస్సింగ్ చిల్డ్రన్స్ సమాచారాన్ని సేకరించి వాటిని త్వరగా పరిష్కారించండి అని తెలేయజేసారు. ఈ కార్యక్రమంలో సంభంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఐకేపీ కేంద్రాల్లో కొనుగోళ్లు అస్తవ్యస్తం

- **రైతులను ఇబ్బంది పెడితే ఊరుకోం..రైతు గోస - బీజేపీ భరోసా'లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు.**
- **కొనుగోలు కేంద్రాల్లో కనీస సౌకర్యాలు సున్నా..**
- **కేసముద్రం మండల శాఖ అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్.**



**మహబూబాబాద్ జిల్లా చట్టం న్యూస్/కేసముద్రం :** ?కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,వారి సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు మండిపడ్డారు.?తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన 'రైతు గోస – బీజేపీ భరోసా' కార్యక్రమంలో భాగంగా సోమవారం కేసముద్రం మండలంలో విస్తృత పర్యటన నిర్వహించారు.?కేసముద్రం మండల శాఖ అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండలంలోని కేసముద్రం ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బీజేపీ నాయకుల బృందం సందర్శించింది. కేంద్రంలో పడిగాపులు కాస్తున్న రైతులతో నేరుగా మాట్లాడి వారు ఎదుర్కొంటున్న కష్టాలను, సమస్యలను అడిగి తెలుసుకున్నారు.?అనంతరం వల్లభు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకోవడానికి రైతులు వారాల తరబడి కొనుగోలు కేంద్రాల వద్దే నిరీక్షించాల్సి రావడం దుర్మార్గమన్నారు ముందస్తు ప్రణాళికలు లేకపోవడం వల్లే గొనె సంచుల కొరత,రవాణా (లారీల) సమస్య వేధిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తూకాల్లో జరుగుతున్న మోసాలపై,తరుగు పేరుతో క్వింటాలుకు చేస్తున్న కటింగ్‌లపై అక్కడి అధికారులను ఆయన నిలదీశారు. కొనుగోలు కేంద్రాలకు వస్తున్న రైతులకు కనీస సౌకర్యాలు కరువయ్యాయని ధ్వజమెత్తారు.ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నా కనీసం తాగడానికి మంచినీటి సౌకర్యం లేదని,నీడ కోసం టార్పాలిన్లు, షెడ్లు ఏర్పాటు చేయకపోవడం దారుణమన్నారు.కేసముద్రం మండల శాఖ అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ మాట్లాడుతూ రైతులకు పూర్తి స్థాయిలో కనీస వసతులు కల్పించి,కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు.రైతాంగానికి న్యాయం జరిగే వరకు బీజేపీ క్షేత్రస్థాయిలో పోరాడుతుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షు పొదిల నరసింహ రెడ్డి, కేసముద్రం మండల శాఖ అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్,మండల మున్సిపలిటి కన్వీనర్ బోగోజునగేశ్వర చారి,మంగిశెట్టి నాగన్న, మల్యాల రాములు,పోలేపల్లి సంపత్ రెడ్డి,బానోత్ రాము, వెం సుదీష్, కేసముద్రం మండల బీజేపీ ముఖ్య నాయకులు,కర్యకర్తలు మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.

## అర్పనపల్లి బిడ్డపై వివక్ష ఎందుకు - అంబేద్కర్ విగ్రహం సాక్షిగా పోరాట బాట పట్టిన షేక్ షాహిద్.

# నిరుద్యోగ క్రీడాకారుడి ఆవేదన

**మహబూబాబాద్ జిల్లా చట్టం న్యూస్/కేసముద్రం :** అంతర్జాతీయ వేదికలపై దేశం కోసం పతకాలు సాధించిన క్రీడాకారుడికి సొంత గడ్డపై దక్కాల్సిన గౌరవం ఇదేనా? అని అర్పనపల్లి గ్రామానికి చెందిన అంతర్జాతీయ క్రీడాకారుడు,తెలంగాణ ముస్లిం హక్కుల పోరాట సమితి సోషల్ మీడియా చైర్మన్ షేక్ షాహిద్ ప్రశ్నించారు.నిరుద్యోగ యువతకు,క్రీడాకారులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం విస్మరించడంపై నిరసిస్తూ, సోమవారం కేసముద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన తన మిత్రులతో కలిసి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా షాహిద్ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. “ఎన్నికల సమయంలో గెలుపు కోసం మా కష్టం,మా సేవలు కావాలి.. అధికారం రాగానే మమ్మల్ని నిర్లక్ష్యం చేయడం ఏ రకమైన ప్రజా పాలన? కష్టపడే తత్వం ఉన్న నిరుద్యోగులను రాజకీయ కారణాలతో వేధించడం దుర్మార్గం ఒక ఉద్యమకారుడి బిడ్డగా,దేశం గర్వించేలా ఆడిన క్రీడాకారుడిగా నాకు కనీస గుర్తింపు ఇవ్వరా?” అని నిలదీశారు.రాజకీయ కక్ష సాధింపులతో ఒక యువకుడి జీవితాన్ని, క్రీడా కెరీర్‌ను బలి చేయడం ప్రజాస్వామ్యానికే సిగ్గుచేటని ఆయన మండిపడ్డారు. “ప్రభుత్వ హామీలను నమ్మి, రాత్రింబగళ్లు శ్రమించిన యువతను నట్టేట ముంచడం మీ మార్కు రాజకీయమా?” అని ప్రశ్నించారు.సొంత ఊరి బిడ్డగా, కష్టాల్లో ఉన్న యువకుడిగా తనకు న్యాయం చేయమని వేడుకుంటున్నా ఎవరూ స్పందించకపోవడంపై ఆయన ఆవేదన చెందారు. ప్రజా ప్రతినిధుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా, కాలయాపన తప్ప ఫలితం లేదని, అందుకే అంబేద్కర్ విగ్రహం సాక్షిగా తన ఆవేదనను వెళ్లగక్కుతున్నానని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి, తనకు ఇచ్చిన హామీ మేరకు వెంటనే ఉద్యోగ అవకాశం కల్పించాలని,లేనిపక్షంలో ప్రజా సంఘాలను కలుపుకుని పోరాటాన్ని ఉధృతం చేస్తానని షాహిద్ హెచ్చరించారు.





# ఫోటోగ్రాఫర్ కరుణాకర్‌కు ఘన నివాళి – సంస్మరణ సభ

### 25,500 ఆర్థిక సహాయం.

**మహబూబాబాద్ జిల్లా చట్టం న్యూస్/కేసముద్రం :** ఇటీవల అకాల మరణం చెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్ ఇనుముల కరుణాకర్‌కు కేసముద్రం ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. స్థానికంగా జరిగిన సంస్మరణ సభలో ఫోటోగ్రాఫర్ మిత్రులు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కరుణాకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించిన అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, దశాబ్దాలుగా ఎంతోమంది జీవితాల్లోని తీపి గురుతులను తన కెమెరాలో బంధించిన కరుణాకర్ ఇక లేరనే వార్త జీర్ణించుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కరుణాకర్ కేవలం ఫోటోగ్రాఫర్ మాత్రమే కాదు, అందరితో కలిసిమెలిసి ఉండే మంచి మనసున్న వ్యక్తి అని కొనియాడారు. ఆయన లేని లోటు ఫోటోగ్రాఫర్ కుటుంబానికి,అసోసియేషన్‌కు తీరనిదని పేర్కొన్నారు. కరుణాకర్ కుటుంబానికి అసోసియేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.



## కొత్తకోట తహసిల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన సుభాష్ నాయుడు



**వనపర్తి 25 మే 2026 ( చట్టం న్యూస్ ) :** కొత్తకోట నూతన తహసిల్దారుగా ఉప్పాల సుభాష్ నాయుడు గురువారం రోజున పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంటామని ముఖ్యంగా భూ సమస్యలపై ప్రత్యేక దృష్టితో పేదవాడికి సమస్యల పరిష్కారంలో ప్రాధాన్యత ఇస్తానని అలాగే ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల్లో అర్హులకు అందేటట్లు కృషి చేస్తానని తెలిపారు. కార్యాలయానికి వచ్చే ప్రతి ఒక్కరూ దళారులను ఆశ్రయించవద్దని నేరుగా వచ్చి తమ సమస్యలు దరఖాస్తు రూపంలో విన్నవించుకోవాలని కోరారు. ప్రజల సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్రస్థాయిలో విచారణ చేసి న్యాయం జరిగేలా చూస్తానని ప్రతి ఒక్కరూ గ్రహించాలని కోరారు. కార్యాలయ పనివేళల్లో సంబంధిత అధికారుల ద్వారా సంప్రదించవచ్చని తెలిపారు. భూభారతి ఆన్లైన్ లో భూమికి సంబంధించిన వివరాలు సరిగ్గా లేనిచో కార్యాలయ పని దినాలలో సంప్రదించి పరిష్కరించుకోవాలని కోరారు.

## కేసముద్రం యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎండి రియాజ్ ఖాన్.



**మహబూబాబాద్ జిల్లా చట్టం న్యూస్/కేసముద్రం :** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎండీ.రియాజ్ ఖాన్ ను నియమించినట్లు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. మహబూబాబాద్ లో ఈ మేరకు సోమవారం కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అజ్మీర సురేష్,జిల్లా ఇన్చార్జి భూక్య వెంకటేష్ లు ఈ ఉత్తర్వులను ఎండి.రియాజ్ ఖాన్ కు అందజేశారు.ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన ఎండి రియాజ్ ఖాన్ మాట్లాడుతూ తన నియామకానికి కృషిచేసి సహకరించిన రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్,ఎంపీ పోరిక బలరాం నాయక్,డిసిసి అధ్యక్షురాలు భూక్య ఉమ,డిసిసి మాజీ అధ్యక్షులు జె.భరత్ చందర్ రెడ్డి,మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి,జిల్లా అధ్యక్షుడు అజ్మీర సురేష్ నాయక్,జిల్లా ఇన్చార్జి భూక్య వెంకటేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు కంకర అయ్యప్ప రెడ్డి,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు,డిసిసి అధికార ప్రతినిధి అంబటి మహేందర్ రెడ్డి,ఆర్టీఏ సభ్యులు రావుల మురళి,మునిసిపల్ చైర్ పర్సన్ బానోతు సునీత వెంకన్న,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గొల్లపల్లి మహేందర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. కేసముద్రం మున్సిపల్ పరిధిలో యూత్ కాంగ్రెస్ ను బలోపేతం చేసి రాబోయే రోజుల్లో మరింత మంది యువకులు పార్టీ వైపునకు ఆకర్షితులయ్యేలా చేస్తానని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను యూత్ కాంగ్రెస్ ద్వారా ప్రజల్లోకి తీసుకు వెళ్తానని అన్నారు.

## గర్భిణీ స్త్రీలకు మెడికల్ టెస్టులు పిల్లల యొక్క తల్లిదండ్రులకు ఫుడ్ కాంపిటీషన్ కార్యక్రమం

**సిడిపిఓ వాణిశ్రీ,**





**మే 25 (చట్టం):** జగిత్యాల జిల్లా ఉమ్మడి వెల్గటూర్ మండలంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99వ రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా ఈనెల తేదీ 25 నుండి 30వ తేదీ వరకు మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐదురోజుల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ ఇందులో భాగంగా ఈరోజు అనగా 25 మే 2026 రోజున పోషక పదార్థాల పైన అవగాహన కార్యక్రమం, గర్భిణీ స్త్రీలకు మెడికల్ టెస్టు, పిల్లల యొక్క తల్లిదండ్రులకు ఫుడ్ కాంపిటీషన్ అనే కార్యక్రమాలను వెల్గటూర్ 1 మరియు వెల్గటూర్ 2 సెక్టర్ అంగన్వాడి సెంటర్ లబ్ధిదారులతో ఈరోజు వెల్గటూర్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ఆవరణలో నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వెల్గటూర్ గ్రామ సర్పంచ్ బండమీది కవిత, ఉప సర్పంచ్ గంగ్ర ప్రతాప్ రావు, మెడికల్ ఆఫీసర్, వార్డు సభ్యులు, ఐసిడిఎస్ సిడిపిఓ వాణిశ్రీ, ఏ సిడిపిఓ మౌనిక, వెల్గటూర్ వన్ సూపర్వైజర్ స్వప్న, వెల్గటూర్ టు సూపర్వైజర్ ఆండాలు, రెండు సెక్టార్ల యొక్క అంగన్వాడీ టీచర్లు మరియు ఆయమ్మలు ఇట్టి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిడిపిఓ వాణిశ్రీ, మేడం మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు మరియు పిల్లల యొక్క తల్లిదండ్రులకు పోషక విలువల కలిగిన సమతుల్య ఆహారం తీసుకోవాలని అవగాహన కల్పించారు. అదేవిధంగా పిల్లల యొక్క అభివృద్ధిలో తల్లితో పాటు తండ్రి భాగస్వామ్యం కూడా వారి ఎదుగుదలకు చాలా ముఖ్యమని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పోషకాలతో కూడిన ఆహార పదార్థాలను తయారుచేసి ప్రదర్శించడం జరిగింది మరియు పిల్లల తల్లిదండ్రులకు బాలామృతంతో వివిధ రకాల ఆహార పదార్థాలు తయారు చేయవచ్చు అని తెలియజేస్తూ ఫుడ్ కాంపిటీషన్ నిర్వహించడం జరిగింది.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

### 99వ రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా ఉమెన్స్ వీక్.

**పెగడపల్లి, మే 25( చట్టం న్యూస్ ):** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలపరిధిలో అయితుపల్లి మూడు వ అంగన్వాడీ సెంటర్లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ భాగంగా ఉమెన్స్ వీక్ జరుపుకున్నారు. ఈ కార్యక్రమం సర్పంచ్ మ్యకల అంజమ్మ – మల్లయ్య, ఉప సర్పంచ్ – గోలి సంజీవ రెడ్డి, వార్డు మెంబర్ పద్మ, సూపర్ వైజార్ సుభద్ర, సెక్రటరీ మంజుల, ఆశ వర్కర్ నిర్మల,అంగన్వాడీ టీచర్స్ మిర్యాని, అంజమ్మ , విజయ లక్ష్మీ, సఫియా బేగం గర్భిణీ స్త్రీలు, మహిళలు వారందరూ పాల్గొన్నారు. వంటల ప్రోగ్రాం పెట్టడం జరిగింది ఇందులో సుప్రజ విక్రమ్, పుష్పలత ప్రశాంత్ ,మౌనిక, సూర్య,పాలుగోన్నారు.వీరికి బహుమతులు కూడా ఇవ్వడం జరిగింది



## చట్టం సాహితీ లోకం 95814 19999

### మౌనమే మహాయుధం

ఆవేశం అనర్థాలకు ఆజ్యం పోసే నిప్పురవ్వ!
నీ నిబ్బరమే గెలుపు, శత్రువుకు అదే సమాధానం.
నిజం నిలబడేది నిశ్శబ్ద శిఖరం మీదే,
కాలం కరిగినా న్యాయమే గెలుస్తుంది.

తనవాళ్లే మాటల తూటాలు పేల్చినా,
మనసును గాయం చేసే ములుకులు విసిరినా,
మౌనంతో నిలిస్తేనే మనశ్శాంతి మిగులుతుంది.
మాటల యుద్ధంలో గెలిచినా ఓటమే,
మౌన యుద్ధంలో ఓడినా గెలుపే.

రెచ్చగొట్టే వాళ్ళున్నారు, నటించే వాళ్ళున్నారు,
నవ్వుతూనే నెత్తుటి గాయాలు చేసేవాళ్ళున్నారు,
నీ పతనం కోసం పన్నాగాలు పన్నేవాళ్ళున్నారు,
నీ ఎదుగుదలను ఓర్వలేని అసూయ పక్షులున్నారు.

నీ మౌనాన్నే నేరంగా చిత్రీకరించే వాళ్ళున్నారు,
నీ సహనాన్నే అసమర్థత అని నిందించేవాళ్ళున్నారు,
కానీ గుర్తుంచుకో, నీ నిశ్శబ్దమే వాళ్ళ అహంకారానికి జీవ సమాధి.
ఓర్పే నిన్ను గెలిపించే వజ్రాయుధం,
నిగ్రహమే సాధించే విజయం.

అబద్ధం అగ్ని కణమై దహిస్తుంది కుట్రకోణం!
నిజం నిలదీయాలని నరనరాన ఆవేశం ఉప్పొంగినా,
గుండె లోతుల్లో న్యాయం కోసం జ్వాల రగిలినా,
ఆవేశం ఆయుధం కాదని తెలిసినవాడే ధీరుడు.

కోపపు మాటల్ని వక్రీకరించి దోషిగా చిత్రించే లోకం ఇది,
కన్నీటిని కూడా నాటకమని హేళన చేసే జనం ఇది.
మౌనం బలహీనత కాదు, అది బ్రహ్మాస్త్రం,
అది తూటా కాదు, అఖండమైన ఆత్మబలం.

అరుస్తూ ఓడేవాడు అల్పుడు,
మౌనంగా గెలిచేవాడే మహావీరుడు.
మాటలతో కాదు, చేతలతో గెలవాలి,
కేకలతో కాదు, కీర్తితో నిలవాలి.


మౌనమే ఆభరణం, శాంతే దాని కాంతి,
ధీరత్వమే సామ్రాజ్యం, స్థైర్యమే దాని శక్తి.
ఈ నాలుగే నిన్ను నిలబెట్టే స్తంభాలు,
నీ విజయానికి ఇవే తిరుగులేని సోపానాలు.

- ఆనగల్లు మునిరత్నం
పూతలపట్టు, చిత్తూరు జిల్లా
చరవాణి: 9963288544



చట్టం సాహితీ లోకం 95814 19999

### మనుమడి గ్రాడ్యుయేషన్ లో



నలభై సంవత్సరాలు అధ్యాపకుడిగా పనిచేసి
ఎంతోమందికి చదువుతో బాటు సంస్కారాన్ని నేర్పి
మేము క్రిస్టమస్ సెలవులకు వచ్చినపుడు
తెలుగులోనే మాట్లాడాలని
వేమన ,సుమతీ శతకాలు
రామాయణ, మహాభారత గాథలు చెప్పి
దొంగలు పట్టుకెళ్ళనిది విద్య ఒకటేయని
చెప్పిన తాతయ్య
నేను నీవు చెప్పినట్లే చదువుకుని
నేషనల్ టాలెంట్ పరీక్షలో ఉత్తీర్ణత చెంది
గ్రాడ్యుయేషన్ ఫంక్షన్ లో
పురస్కారాన్ని తీసుకుంటున్నా
డెబ్బై సంవత్సరాలు దాటాయి
ఓపిక లేదనక అమెరికా అమ్మమ్మ తో తప్పకరా
మా సరస్వతీనిలయాన్ని
అదే విద్యాసంస్థ చూపిస్తానంటే
ఏబది సంవత్సరాలు నాతో కాపురం చేసిన
నా ధర్మపత్ని తప్పక వెళదాం
అసలు కన్న వడ్డీ ముఖ్యం
మారు మాట్లాడక
మనుమడు సుప్రతిక్ చెప్పినట్లు అమెరికా వెళదాం
రోజు రోజుకు ఓపిక సన్నగిల్లుతోంది అని
తానే స్వయంగా తాతయ్య నేను వస్తున్నామని
చెప్పి వెళ్ళి
సంతోషంగా మనుమడితో ఫోటో తీసుకుని
ఒరే కన్నా జన్మ తరియి0చిందని పైకి అంటే
విద్యాసంస్థ ప్రాంగణంలో
పాదాలకు నమస్కరించిన
మనుమడిని
'మనోవాంఛాభి సిద్ధిరస్తు
దీర్ఘాయుష్మాన్ భవ 'అని
వణుకుతున్న చేతులతో
ఆశీర్వదించి ప్రేమతో తలనిమిరాము..!!

కవిమిత్ర, సాహిత్యరత్న
ఆచార్య అయ్యలసోమయాజుల ప్రసాద్.
( పుష్యమి )
సెయింట్ లూయిస్
అమెరికా.

చట్టం సాహితీ లోకం 95814 19999

### ఒకే తల్లి బిడ్డలం

ఒక గూటిలోని గువ్వలమై
కష్ట సుఖాలు పంచుకున్న సోదరులమై
రక్తసంబంధ అనుబంధమై
మేనులు దూరంగా వున్నా
మనసులు దగ్గరగా వుండే అన్నదమ్ములం!

అమ్మవడిలో ఒదిగినా పిల్లలమై
నాన్న వరవడిలో ఎదిగిన సోదరులమై
అల్లారుముద్దుగా పెరిగిన అన్నదమ్ములం
వయసు రీత్యా విడిపోయిన బంధువులం!

బాల్యమంతా ఒకరికి ఒకరు నీడలం
బతుకు బడిలో ఒదిగిన గువ్వలం
ఎవరెక్కడున్న ప్రేమను పంచే బిడ్డలం
ఎంత ఎదిగిన అమ్మనాన్నలకు వారసులం!




డా.ప్రసాదు యంవివి(సాదు)
కల్లూరు, ఖమ్మం జిల్లా

చట్టం సాహితీ లోకం 95814 19999

### ఎలీనినో ప్రభావమా..!



ఏమిటి ఎండలు
ఎక్కడి ఎండలు
మండుతున్న సూర్యుడు
మండిస్తున్న భానుడు
రాలుతున్న ప్రాణాలు
ఆశలేని జీవులు.
కనికరం లేకుండా
జాలి చూపకుండా
వస్తోంది వేడి
భయంకరమైన తాకిడి.
అలసటతో
ఆందోళన తో సాగుతున్నాం.
చెమట చుక్కలు వరదలై
తీవ్ర సంక్షోభమై మసులుతున్నాం.
మౌనంగా రోధిస్తున్నాం
ఇక కరుణించమని వేడుతున్నాం.
ప్రకృతి కోపమా
మానవ తప్పిదమా
ఏ ప్రభావం అయినా
ఫలితం దారుణం
బహు అయోమయం.
ఎండకు అలసట లేదు
జీవులపై కరుణ లేదు.

డా. యణమనగండ్ల రాజేందర్
వికాస వేదిక కార్యదర్శి
ఇల్లందు, భద్రాద్రి కొత్తగూడెం.



చట్టం సాహితీ లోకం 95814 19999

### శ్రీరాముని భక్తి గేయం



పల్లవి
కోదండ రామా కొలిచెదరా
కోరి వచ్చి నిన్ను పూజింతురా
దశరథ నందన దయ జూడరా
కౌసల్య రామా కరుణించరా
॥ కోదండ రామా॥

చరణం
రాతిని నాతిగ జేసిన పావన పాదము
కోతిని జ్ఞానిగ జేసిన పావన నామము
శివుని విల్లును విరిచిన వీరుడవు
పరశురామ గర్వ భంగమొనర్చితివి
॥ కోదండ రామా॥

చరణం
తండ్రి మాట నిలుపుటకై అడవులకేగితివి
సౌమిత్రి, సీతలను నీ వెంట వచ్చిరి
మాయలేడిగ నున్న మారీచుని చంపితివి
సీత కనిపించక ఎంతో రోదించితివి
॥ కోదండ రామా॥

చరణం
జటాయుపక్షిని గాచిన దొరవయ్యా
శబరికి మోక్షము నిచ్చిన దైవానివయ్యా
మారుతిని వెంట కిష్కింద కేగియు
వాలిని తెగటార్చి సుగ్రీవుడిని బ్రోచితివి
..॥ కోదండ రామా॥

చరణం
సీతజాడ తెలిసి ఆనందించితివి
వానరులతో వారిధి కట్టించితివి
దశకంఠుని చంపిన దైర్యవంతుడవు
విభీషనునికి లంకా రాజ్యమొసంగితివి
॥ కోదండ రామా॥


చరణం
అయోధ్యకేగియు ఆనందముగాను
పట్టాభిషేకమును చేసుకున్నావు
ప్రజలను కన్న బిడ్డలుగ పాలించినావు
రామరాజ్య పరిపల చేసినావు
॥ కోదండ రామా॥

అక్కి నర్సింలుగౌడ్
విశ్రాంత ఉపాధ్యాయుడు
మల్లాపూర్ రంగారెడ్డి జిల్లా
కవి గాయకుడు

-------

చట్టం సాహితీ లోకం 95814 19999

### శక్తి పుంజం



ధనం కేవలం ధాన్య సహిత శ్రమఫల మార్పిడికి సాధనమే
దయగల హృదయమున కలిగేది దరిద్ర దాహ నివారణమే
పొరుగున ఆకలి మంటలు అన్నముతో చల్లార్చుట శుభమే
సమతా సుధారసం సజీవ జగతికి జీవన సత్య సాఫల్యమే

ప్రయాణంలో ఏసి గాలి కొరకు అధిక ధనం సమంజసమే
కానీ కూర్చునే సీట్లలో విభేదాలు మాత్రం అసమంజసమే
ప్రయాణ గమ్యమందు అందరినీ గౌరవించడం ప్రధానమే
సమాన ఆసన సౌఖ్యమే మన సంస్కృతి చెప్పిన సత్యమే

వనమున విహరించు విహంగములకెక్కడ ఈ విభేదములు
కురిసే వర్షము ఈ వసుధకెల్ల సమత్వమై జాలువారె వరములు
సూర్యకిరణ జ్యోత్స్న ఈ ధరణిలో సమాన కాంతి వెలుగులు
ప్రకృతి ప్రకటించు ఈ పరస్పర మమతలే నిజ ప్రమాణములు

వెలుపల దుర్వాసన వెదజల్లి లోపల సుగంధముండగలదా?
బయట అశాంతి రగిల్చి గృహమున శాంతి నిలువగలదా?
పరులపై అసౌకర్య భారము పెట్టి సుఖజీవనముండగలదా?
సహజీవన మార్గమున సాగినపుడు జీవితము సార్థకముకాదా?

రామరాజ్య ధర్మగాథ రంజితమైన సమభావ దీప్తులే సమతకు సాక్ష్యం
మహాభారత జీవనరీతి మానవ మైత్రికి వేసిన బాటలే మనకు నిదర్శనం
అన్నమును పంచుకొనిన ఆత్మీయ బంధముల సౌరభాలే శాంతి సౌధం
ఎప్పటికైన ఐక్య జీవనమే భారత భువికి శోభలీనే సనాతన శక్తి పుంజం.

రచన బిటవరం శ్రీమన్నారాయణ ఎలుకూర్తి హవేలీ వరంగల్.

చట్టం సాహితీ లోకం 95814 19999

### ధరిత్రి....రోధన



సకల చరాచర జగత్తుకు
మూలాధారం ధరిత్రి..

బిగ్ బ్యాంగ్ తో జనించి
పరమాణు వంత సృష్టితో
మొదలెట్టి..
అనంత జీవరాశుల్ని..
అవలీలగా పుట్టించిన
అవని..ధరిత్రి.

పంచ భూతాలను
కాలం.. సృజించి
సహ జీవనం.. చేయమంటే..
రెండు కాళ్ల మానవ మృగాలు
ప్రకృతి ని వికృతి చేస్తూ..
భూదేవికి భారంగా
సకల జీవరాశులకు శాపం గా
మనుగడ సాగిస్తున్నారు.

యుద్ధాల పేరుతో
మానవ హననం..
కాంక్రీట్ జంగిల్స్ నిర్మాణం తో
ప్రకృతి.. ధ్వంసం.

పరిశ్రమల ముసుగులో
విష వాయువుల వెదజల్లుతూ
నీటి కల్మషం తో
వింత రోగాలను తయారుచేసుకొని

అందమైన.. ధరణిని
అధోగతి పాలు చేసుకొని
మానవులు.. తమ ఘోరీలను
తామే తవ్వు కొంటున్నారు.

నవ నాగరికత పేరున
ఆటవిక జీవనం..
సాగిస్తూ..ధరిత్రిని
కల్మష కాసారం చేస్తున్నారు.

ప్రకృతి వైపరీత్యాలను
ఆహ్వానించి.. అధోగతి
పాలవుతూ..అనారోగ్య
సమాజాన్ని స్థాపించుకొని
జీవన సమరం..సాగిస్తున్నాడు.

ధరిత్రిని కాపాడితే
మనుగడ సుసాధ్యం.
లేకుంటే..జీవనం దుస్సాధ్యం.

విజయకుమార్ గడియా
బెంగుళూరు.

చట్టం సాహితీ లోకం 95814 19999

### నేను కవిగా ఎదగటానికి ఉ ,గో.రా గారే నాకు స్ఫూర్తి



వారి భావాలే బీజాలై
నాలో నిలిచాయి

వారి తెగువ ధైర్యం నచ్చి వారి
అడుగుజాడల్లో నడుస్తున్న

అవినీతి అక్రమాలను
ఉ,గో,రా గారు ప్రశ్నిస్తారు

అణగారిన జనం కోసమే
నేను పోరాడుతానంటారు

చావైనా, రేవైనా నా
జీవితం వారితోనే అంటారు

అక్రమార్కులను ఎదిరిస్తా
అవినీతి నీ ఎండగడతా

నేను బ్రతికినంత కాలం
నిజాయితీతో జీవిస్తా

అవినీతి రాజకీయాలు నాకు
వద్దంటారు ఉ, గో రా గారు

నేను బ్రతికేది నాకోసం కాదు
పేద ప్రజల కోసం అంటారు

అలాంటి మహనీయుని
అడుగుజాడల్లో నేను నడుస్తా

వారి ఆశయ సాధన కోసం
నేను కృషి చేస్తూనే ఉంటా

వారితో నున్న పరిచయాలను
నెమరు వేసుకుంటూ నడుస్తా

రచన... సౌపాటి ప్రభాకర్
బ్రాహ్మణ కోదూరు గ్రామం
సాహితీ రత్న తెలుగుతేజ
నంది అవార్డుల గ్రహీత
చరవాణి 81 84 97 44 6 0

చట్టం సాహితీ లోకం 95814 19999

### గుడిసె:



గుడిసెలో గతి లేకున్నా
నీతిగా సాగుతున్న
సంసారం,
గుడిసెలో
డబ్బులైతే లేవు
తాటాకులనే
ఏసీలున్నాయి!
గుడిసెలో చెప్పుకునే
గొప్పలేమి లేవు,
కానీ
"సంతృప్తినిచ్చిన "
గడియలున్నాయి!
గుడిసె కష్టాలు
మట్టి గోడలు
దాటకపోయిన
హృదయ గదుల్లో
పరిష్కారాలు దొరికాయి!
పెద్దింటి ప్రతిధ్వనులు
గుడిసింటివాకిట
ఓడాయి
గుడిసెలో
"పత్తి దూస్తులైతే"
లేవు కాని
చక్కని
దేహాలున్నాయి,
గుడిసెలో
పరమాన్నాలైతే
లేవు కానీ
కడుపు నిండుగావుంది,
గుడిసెలో
గర్వమైతే లేదు,
కానీ
"ఆత్మగౌరవం"
కొలువు తీరింది!
గుడిసెలో
పరులజోలైతే
లేదు కానీ
ఆదరించే
మనసున్నా
మనుషులున్నారు!
గుడిసెలో
గొప్ప "ఆభరణాలైతే"
లేవు కాని
గొప్ప గుణములున్న
యోధులున్నారు,
గుడిసెలో
"మానవత్వం "
పోర్లాడింది,
పెద్దింటిలో
దుర్గంధం విచింది,
కానీ
గుడిసెలో
" కరుణ గ్రంధాలు"
ప్రేమ వర్షాలై
వర్షించాయి
వెరసి గుడిసె పై
గొప్పింటి
నరులాగ్ని రాజింది
కానీ
వర్షం తోడై
గుడిసెను కాసింది
వెలసి
గుడిసెకు
" మానవత్వమే "
గొప్ప కొప్పై నిలిచింది
గుడిసే గెలిచింది,

డాక్టర్ :కందుల సుధాకర్
తెలంగాణ కేసరి,
సోషల్ రిఫార్మర్,
సేవ రత్న,స్వర్ణనంది
అవార్డు గ్రహీత,
మానవ విలువల
సందేశకుడు,
ఖమ్మం జిల్లా,
9390708322.

---------




# చట్టం చిత్రం

# రామాయణ్‌కు హన్స్ జిమ్మర్ సంగీతం అదనపు ఆకర్షణ

రామాయణ విదేశీయులను కూడా ఆకర్శించడం ఖాయం హిందీలో తెరకెక్కుతున్న ఇతిహాసం 'రామాయణ్'పై సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నితీశ్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ అద్భుత కావ్యం ఇండియాకే పరిమితం కాకుండా అంతర్జాతీయ స్థాయిలో ఆకట్టుకుంటుందని ఏఆర్ రెహమాన్ అన్నారు. దాదాపు 4000 కోట్ల బ్జడెట్‌తో నమిత్ మల్హోత్ర ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ గొప్ప ఇతిహాసం గురించి ప్రపంచానికి తెలియాలన్నదే నిర్మాతగా ఆయన ఆకాంక్ష. ఈ చిత్రానికి సంగీత దర్శకుడు ఏ.ఆర్ రెహమాన్‌తోపాటు హాలీవుడ్ దిగ్గజ సంగీత దర్శకుడు హన్స్ జిమ్మర్ కూడా పని చేస్తున్నారు. ఆయనతో కలిసి పనిచేయడం గురించి తాజా ఇంటర్వ్యూలో రెహమాన్ మాట్లాడారు. 'సంగీత ప్రపంచంలో ఆయనది విభిన్నమైన శైలి. మాది గొప్ప స్నహం. మన దేశానికి, సంస్కృతికి సంబంధించిన గొప్ప చిత్రానికి మేమిద్దరం కలిసి పనిచేయడం ఆనందంగా ఉంది. జిమ్మర్‌ను ఈ కథలోకి తీసుకురావడం అంటే ఆయన్ను ప్రపంచ వేదికపై ఒక అంబాసిడర్‌లా నిలబెట్టడమే. ఆయన వల్ల విదేశీయులు కూడా ఈ చిత్రాన్ని వీక్షిస్తారు. ఒక భారతీయ సినిమాకు హన్స్ జిమ్మర్ ఎలాంటి సంగీతాన్ని అందించారో చూడాలనే ఎగ్జైట్‌మెంట్‌తో ఫారినర్స్ సైతం థియేటర్లకు వస్తారు. అలాంటి గొప్ప కళాకారుడితో కలిసి పనిచేయడం నాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నా. అలాగే నా కెరీర్‌లోనే ఇదిఅతిపెద్ద చిత్రాల్లో ఒకటి. కథ పరంగానే కాదు అన్నివిధాలా ఇది ఆడియన్స్‌ను అలరిస్తుంది. ఈ సినిమా కోసం ఉపయోగిస్తున్న లేటెస్ట్ టెక్నాలజీ సినిమాను నెక్ట్స్ లెవల్‌కి తీసుకెళ్తుంది. దీని ట్రైలర్ త్రీడీలో చూశాను. అద్భుతంగా ఉంది. ఇండియాలోనే కాకుండా గ్లోబల్ స్థాయిలో ఈ తరహా చిత్రాన్ని చూడలేదు. త్రీడీ విజువల్స్, మ్యూజిక్ ప్రేక్షకులను కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్తాయి. ఇది భారతదేశంలో రూపొందిన అద్భుతమైన చిత్రాలలో ఒకటిగా నిలుస్తుంది' అని రెహమాన్ అన్నారు. రణ్‌బీర్ కపూర్ రాముడిగా, సాయి పల్లవి సీతగా నటిస్తున్న ఈ చిత్రం రెండు పార్టులుగా తెరకెక్కుతోంది. మొదటి పార్టు ఈ ఏడాది దీపవళికి విడుదల కానుంది. ఇందులో యశ్ రావణాసురుడిగా, సన్నీ డియోల్ హనుమంతుడిగా కనిపించనున్నారు.

## నెట్‌ఫ్లిక్స్‌లో ధనుష్ కర




కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ నటించిన యాక్షన్ థ్రిల్లర్ 'కర' సినిమా కోసం ఎదురుచూస్తున్న అభిమానులకు ప్రముఖ ఓటీటీ దిగ్గజం నెట్‌ఫ్లిక్స్ అదిరిపోయే వార్త చెప్పింది. థియేటర్లలో సందడి చేసిన ఈ చిత్రం ఇప్పుడు డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. ఇప్పటికే మే 28 నుంచి స్ట్రీమింగ్ ప్రారంభం కానుందనే వార్తలు వినిపించగా.. తాజాగా ఈ మూవీ భాషల విషయంలో కూడా అధికారిక స్పష్టత వచ్చింది. కేవలం తమిళ ప్రేక్షకులకు మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా ఉన్న సినీ అభిమానులను దృష్టిలో పెట్టుకుని నెట్‌ఫ్లిక్స్ ఈ చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో అందుబాటులోకి తీసుకురానుంది. తమిళంతో పాటు తెలుగు, హిందీ, కన్నడ, మలయాళం భాషల్లో కూడా ఈ సినిమాను మే 28 నుంచి స్ట్రీమింగ్ చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. దీనికి సంబంధించిన పోస్టర్‌ను సోషల్ మీడియా వేదికగా విడుదల చేయడంతో అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది. దర్శకుడు విఘ్నేష్ రాజా తెరకెక్కించిన ఈ చిత్రంలో ధనుష్ 'కరస్వామి' అనే లోకల్ దొంగ పాత్రలో కనిపించనున్నారు. తన కెరీర్‌లో మరో డిఫరెంట్ క్యారెక్టర్‌తో ప్రేక్షకులను ఆకట్టుకునేందుకు ప్రయత్నించారు. సినిమా థియేటర్లలో విడుదలైనప్పుడు మిక్స్‌డ్ రెస్పాన్స్ వచ్చినప్పటికీ.. ధనుష్ నటన, యాక్షన్ సన్నివేశాలు మంచి ప్రశంసలు అందుకున్నాయి.

--------

# లక్కీ ఛార్మ్ త్రిష

## ముగ్గురు హీరోలకు బ్లాక్ బస్టర్లు



సౌత్ ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న త్రిష మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. వరుసగా కోలీవుడ్ స్టార్ హీరోల కెరీర్‌లో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాల్లో ఆమె భాగం కావడం ఇప్పుడు అభిమానుల మధ్య ఆసక్తికర చర్చకు దారితీసింది. దీంతో 'త్రిష లక్కీ ఛార్మ్' అంటూ నెటిజన్లు సోషల్ మీడియాలో పోస్టులు చేస్తున్నారు. ఇటీవల ఓ అభిమాని సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ విపరీతంగా వైరల్ అయింది. ప్రముఖ హీరోలు అజిత్, విజయ్, సూర్య కెరీర్‌లలో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాల్లో త్రిష హీరోయిన్‌గా నటించడాన్ని ప్రస్తావిస్తూ.. 'వారి బ్లాక్‌బస్టర్ విజయాల వెనుక త్రిష మ్యాజిక్ ఉంది' అంటూ రాసుకొచ్చాడు. ఈ పోస్టును త్రిష తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో షేర్ చేస్తూ హార్ట్ ఎమోజీతో స్పందించింది. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. ప్రస్తుత తమిళనాడు సీఎం, కోలీవుడ్ స్టార్ హీరో విజయ్‌తో త్రిష నటించిన 'లియో' సినిమా భారీ విజయాన్ని అందుకుంది. దర్శకుడు లోకేష్ కనగరాజ్ తెరకెక్కించిన ఈ చిత్రం 2023లో విడుదలై ప్రపంచవ్యాప్తంగా రూ.600 కోట్లకు పైగా వసూళ్లు సాధించినట్లు ట్రేడ్ వర్గాలు తెలిపాయి. విజయ్ కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా ఇది నిలిచింది. కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్ నటించిన 'గుడ్ బ్యాడ్ అగ్లీ' కూడా భారీ విజయాన్ని అందుకుంది. దర్శకుడు అధిక్ రవిచంద్రన్ రూపొందించిన ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో త్రిష కీలక పాత్రలో నటించింది. ఈ సినిమా రూ.248 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించి అజిత్ కెరీర్‌లో బి÷-గగెస్ట్ హిట్‌గా నిలిచినట్లు ప్రచారం జరుగుతోంది.

కొంతకాలంగా సరైన హిట్ కోసం ఎదురుచూస్తున్న సూర్య.. 'కరుప్పు' (తెలుగులో 'వీరభద్రుడు') సినిమాతో మళ్లీ విజయాన్ని అందుకున్నాడు. ఈ చిత్రంలో త్రిష లాయర్ ప్రీతి పాత్రలో నటించి ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ.300 కోట్లకు పైగా వసూళ్లు సాధించినట్లు సమాచారం. ఈ మూడు సినిమాల్లో కూడా త్రిష హీరోయిన్‌గా కనిపించడంతో.. అభిమానులు ఆమెను 'లక్కీ ఛార్మ్' అంటూ ప్రశంసిస్తున్నారు. ప్రస్తుతం త్రిష తెలుగులో మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న 'విశ్వంభర' చిత్రంలో నటిస్తోంది. దర్శకుడు వశిష్ట మల్లిడి తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో ఆమె అవని పాత్రలో కనిపించనుంది. ఈ సినిమాపై కూడా ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

# కేన్ ఫెస్టివల్‌లో మెరిసిన ఐశ్వర్య

## ట్రోలర్స్‌కు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చిన కంగనా



ఎప్పటిలాగే ఈ ఏడాది కూడా బాలీవుడ్ నటి ఐశ్వర్యారాయ్ తన ఫ్యాషన్ లుక్‌తో కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో మెరిశారు. తన కుమార్తె ఆరాధ్యతో కలిసి రెడ్ కార్పెట్‌పై యలొలికించారు. అయితే, ఐశ్వర్య లుక్‌పై నెట్టింట కొన్ని విమర్శలు ఎదురవుతున్నాయి. వీటిపై ఐష్ స్పందించనప్పటికీ.. నటి కంగనా రనౌత్ ట్రోలర్స్‌కు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఐశ్వర్య ఫొటోను తన ఇన్‌స్టాలో షేర్ చేసిన కంగన అద్భుతంగా ఉన్నారని ప్రశంసించారు. 'ఫ్యాషన్, స్టైల్ అనేది ఎవరికి నచ్చినట్లు వారు ఎంపిక చేసుకునేవి. వారి ఇష్టానికి, సౌకర్యానికి తగినట్లు ఉంటాయి. ఈ విషయంలో ఏ మహిళ కూడా ఎవరికీ ఎటువంటి వివరణ ఇచ్చుకోవాల్సిన అవసరం లేదు. కేన్స్‌లో ఐశ్వర్య అద్భుతంగా ఉన్నారు. ఆమెను మరేదైనా స్టైల్‌లో చూడాలనుకునే వారు మొదట మీ దగ్గర ఏముందో ప్రపంచానికి చూపించవచ్చు కదా?.. అయినా.. రెడ్‌కార్పెట్‌పై ఎప్పుడూ యువ నటీమణులే ఉండరు. ఇలా 50 ఏళ్లలో ఉన్నవారు కూడా మెరుస్తారు. వారిని చూడడం మీకు అలవాటు లేకపోతే ఇకనైనా అలవాటు చేసుకోండని తన పోస్ట్‌లో కంగనా రాసుకొచ్చారు. ప్రతిష్టాత్మక కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ ఫ్రాన్స్‌లోని కేన్స్‌లో మే 12 నుంచి 23 వరకూ సందడిగా జరిగింది. ప్రముఖ డిజైనర్ అమిత్ అగర్వాల్ ప్రత్యేకంగా రూపొందించిన 'లుమినారా' అనే డీప్ సెర్-బ్లూ గౌన్‌లో ఐశ్వర్య రెడ్ కార్పెట్‌పై నడిచి అందరినీ మంత్రముగ్ధుల్ని చేశారు. రెండోరోజు వైట్ డ్రెస్‌తో ఫొటోలకు పోజులిచ్చారు.

# పర్సెంటేజీల కోసం ఎగ్జిబిటర్ల ఆందోళన

## రంగంలోకి దిగిన మెగాస్టార్ చిరంజీవి



తెలుగు చలనచిత్ర పరిశ్రమలో గత కొన్ని రోజులుగా నిర్మాతలు, సింగిల్ స్క్రీన్ థియేటర్ల యజమానుల మధ్య కొనసాగుతున్న వివాదం ఇప్పుడు కీలక దశకు చేరుకుంది. కలెక్షన్లలో వాటా పద్ధతి అయిన 'పర్సంటేజ్ సిస్టమ్' అంశంపై రెండు వర్గాల మధ్య విభేదాలు మరింత తీవ్రరూపం దాల్చడంతో, పరిశ్రమలో పెద్దదిక్కుగా భావించే మెగాస్టార్ చిరంజీవి ఈ సమస్య పరిష్కారానికి స్వయంగా ముందుకు వచ్చారు. తెలంగాణ ఎగ్జిబిటర్ల అసోసియేషన్ ప్రతినిధులు చిరంజీవిని ఆయన నివాసంలో కలవనున్నట్లు సమాచారం. ప్రస్తుతం మల్టీప్లెక్స్‌లలో కలెక్షన్ల ఆధారంగా పర్సంటేజ్ షేరింగ్ విధానం అమలులో ఉంది. అయితే సింగిల్ స్క్రీన్ థియేటర్ల విషయంలో మాత్రం పాత ఫిక్స్‌డ్ రెంటల్ పద్ధతినే కొనసాగిస్తున్నారని ఎగ్జిబిటర్లు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఓటీటీ ప్లాట్‌ఫామ్‌ల ప్రభావం, విద్యుత్ ఛార్జీల పెరుగుదల, నిర్వహణ ఖర్చులు భారీగా పెరగడం వల్ల సింగిల్ స్క్రీన్ థియేటర్ల పరిస్థితి క్లిష్టంగా మారిందని వారు చెబుతున్నారు. సినిమా హిట్ అయినా, ఫ్లాప్ అయినా ఒకే స్థిర అద్దె చెల్లించాల్సి రావడం తమపై తీవ్ర ఆర్థిక భారం పెడుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దేశంలోని ఇతర ప్రాంతాల్లో అమలవుతున్న రెవెన్యూ షేరింగ్ విధానాన్ని ఇక్కడ కూడా అమలు చేయాలని ఎగ్జిబిటర్లు డిమాండ్ చేస్తున్నారు. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు సనా దర్శకత్వంలో తెరకెక్కిన భారీ చిత్రం 'పెద్ది' జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సినిమా విడుదల సమయంలోనే ఈ వివాదం మరింత వేడెక్కింది. 'పెద్ది' సినిమా నుంచే పర్సంటేజ్ విధానం అమలు చేయాలని తెలంగాణ ఎగ్జిబిటర్ల సంఘం పట్టుబడుతున్నట్లు తెలుస్తోంది. పరిశ్రమలో పెద్ద సమస్యలు వచ్చినప్పుడు ముందుండి స్పందించే వ్యక్తిగా చిరంజీవికి ప్రత్యేక గుర్తింపు ఉంది. ఈసారి ఒకవైపు తన కుమారుడు రామ్ చరణ్ సినిమా విడుదల, మరోవైపు థియేటర్ల యజమానుల సమస్యలు ఉండటంతో ఆయన ఈ వివాదంలో జోక్యం చేసుకున్నట్లు తెలుస్తోంది

# చట్టం స్పోర్ట్స్

## అర్జున్ టెండూల్కర్‌ను చూసి ఎమోషనల్ అయిన సారా!

సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ క్రికెట్ లెజెండ్ సచిన్ టెండూల్కర్ కుమారుడు, యువ లెఫ్ట్ ఆర్మ్ పేసర్ అర్జున్ టెండూల్కర్ ప్రస్తుత ఇండియన్ ప్రీమియర్ లీగ్ సీజన్‌లో లక్నో సూపర్ జెయింట్స్ జట్టు తరపున బరిలోకి దిగాడు. లక్నో హోమ్ గ్రౌండ్ అయిన ఏకనా స్టేడియంలో పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్ ద్వారా ఆయన ఈ సీజన్‌లో తన మొదటి మ్యాచ్ ఆడాడు. తన అరంగేట్రం మ్యాచ్‌లోనే ఆకట్టుకునే ప్రదర్శన చేసిన అర్జున్‌పై ఆయన తండ్రి సచిన్ టెండూల్కర్, సోదరి సారా టెండూల్కర్ సోషల్ మీడియా వేదికగా భావోద్వేగంతో కూడిన ప్రశంసల జల్లు కురిపించారు. భారీ స్కోర్లు నమోదైన ఈ ఒత్తిడితో కూడిన మ్యాచ్‌లో అర్జున్ టెండూల్కర్ తన నాలుగు ఓవర్ల కోటాలో 36 పరుగులు ఇచ్చి 1 వికెట్ పడగొట్టాడు. పంజాబ్ కింగ్స్ పరుగుల వేగానికి అడ్డుకట్ట వేస్తూ, ప్రమాదకరంగా మారుతున్న ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ సింగ్‌ను ఒక పదునైన యార్కర్‌తో హడలెత్తించాడు. చివరకు ఎల్బీగా అవుట్ చేశాడు. ఈ క్రమంలో ఐపీఎల్ 2026లో తొలి వికెట్‌ను ఖాతాలో వేసుకున్నాడు. తన తమ్ముడు అర్జున్ సాధించిన ఈ విజయాన్ని చూసి సోదరి సారా టెండూల్కర్ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. ఇన్‌స్టాగ్రామ్ వేదికగా అర్జున్ ఫోటోలను పంచుకుంటూ ఒక హృదయపూర్వక నోట్ రాశారు. "నువ్వు ఈ ప్రపంచంలోని అత్యుత్తమ విజయాలన్నింటికీ అర్హుడివి నా బుజ్జి తమ్ముడా. నీ కఠిన శ్రమ, ఒత్తిడిని సమర్థవంతంగా ఎదుర్కొనే నీ సామర్థ్యం, మరియు వీటన్నింటి మధ్య నువ్వు ప్రదర్శించిన ఓర్పును చూస్తుంటే నాకు చాలా చాలా గర్వంగా ఉంది. నిన్ను ఎప్పటికీ ఇలాగే ప్రేమిస్తూనే ఉంటాను" అంటూ సారా టెండూల్కర్ తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో రాసుకొచ్చారు. లక్నో సూపర్ జెయింట్స్ జట్టు ఈ సీజన్ లీగ్ దశలో ఆడుతున్న చివరి మ్యాచ్ వరకు అర్జున్ టెండూల్కర్‌కు ప్లేయింగ్ ఎలెవన్‌లో అవకాశం రాలేదు. అయినప్పటికీ పట్టుదలతో ఎదురుచూసిన కొడుకు ఓర్పును తండ్రి సచిన్ టెండూల్కర్ ప్రత్యేకంగా అభినందించారు. "వెల్ డన్ అర్జున్. ఈ సీజన్ పొడవునా నువ్వు నిన్ను మలుచుకున్న విధానం చూసి గర్విస్తున్నాను. ఎల్లప్పుడూ నీ సామర్థ్యాన్ని నువ్వు నమ్మావు. ఈ సీజన్ చివరి మ్యాచ్ వరకు నీకు అవకాశం రాకపోయినప్పటికీ ఎంతో ఓపికగా ఉంటూ, నిశ్శబ్దంగా నీ పని నువ్వు చేసుకుంటూ, సానుకూల దృక్పథంతో నిలిచావు. క్రికెట్ అనేది ఆటగాడి నైపుణ్యాన్ని ఎంతగా పరీక్షిస్తుందో, అంతకంటే ఎక్కువగా అతడి ఓర్పును కూడా పరీక్షిస్తుంది. ఈ రోజు నువ్వు ఈ



రెండింటినీ చాలా అందంగా హ్యాండిల్ చేశావు. నీ కాళ్లు ఎప్పుడూ నేలపైనే ఉండేలా (వినమ్రంగా) చూసుకో, ఈ ఆటను నువ్వు ఎప్పుడూ ప్రేమించినట్లే ఇకముందు కూడా ప్రేమిస్తూ ముందుకు సాగు" అని సచిన్ సోషల్ మీడియాలో ఎమోషనల్ పోస్ట్ పెట్టారు.

.........

## ప్లేఆఫ్స్‌కు రంగం సిద్ధం..



ఐపీఎల్ 2026 సీజన్ ప్లేఆఫ్స్ రేసు ఎట్టకేలకు ఒక కొలిక్కి వచ్చింది. ముంబైలోని వాంఖడే స్టేడియంలో ఆదివారం జరిగిన ఉత్కంఠభరిత పోరులో ముంబై ఇండియన్స్‌పై రాజస్థాన్ రాయల్స్ 30 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ గెలుపుతో రాజస్థాన్ రాయల్స్ పాయింట్ల పట్టికలో టాప్-4 లో నిలిచి చివరి ప్లేఆఫ్స్ బెర్త్‌ను సొంతం చేసుకుంది. కోల్‌కతా నైట్ రైడర్స్, పంజాబ్ కింగ్స్ జట్లతో తీవ్ర పోటీ నెలకొన్నప్పటికీ, రాజస్థాన్ అద్భుత ప్రదర్శనతో ఆ రెండు జట్లను రేసు నుండి పూర్తిగా తప్పించింది. ఇప్పటికే ప్లేఆఫ్స్ చేరిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ టైటాన్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లతో కలిసి రాజస్థాన్ రాయల్స్ నాకౌట్ దశకు చేరుకోవడంతో ఈ సీజన్ లీగ్ మ్యాచ్‌ల ఉత్కంఠ ముగిసింది. ఈ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ ఆటగాడు జోఫ్రా ఆర్చర్ ఆల్‌రౌండ్ ప్రదర్శనతో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. బ్యాటింగ్‌లో కేవలం 15 బంతుల్లోనే 32 పరుగులు బాదడమే కాకుండా, బౌలింగ్‌లో 4 ఓవర్లలో 17 పరుగులిచ్చి 3 వికెట్లు పడగొట్టాడు. మొదట బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ నిర్ణీత ఓవర్లలో 205 పరుగులు చేయగా, లక్ష్య ఛేదనలో ముంబై ఇండియన్స్ 175 పరుగులకే పరిమితమైంది. ముంబై బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ 60 పరుగులతో ఒంటరి పోరాటం చేసినా జట్టును గెలిపించలేకపోయాడు. మే 26 తేదీన ధర్మశాల వేదికగా జరిగే క్వాలిఫైయర్-1 మ్యాచ్‌లో పట్టికలో అగ్రస్థానంలో ఉన్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, రెండో స్థానంలో ఉన్న గుజరాత్ టైటాన్స్ తలపడనున్నాయి. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు నేరుగా ఫైనల్‌కు చేరుకుంటుంది. ఆ తర్వాత మే 27 తేదీన ముల్లాన్‌పూర్‌లో జరిగే ఎలిమినేటర్ మ్యాచ్‌లో మూడో స్థానంలో ఉన్న సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుతో నాలుగో స్థానంలో ఉన్న రాజస్థాన్ రాయల్స్ ఢీకొంటుంది. ఇందులో ఓడిన జట్టు టోర్నీ నుండి నిష్క్రమిస్తుంది. ఎలిమినేటర్‌లో గెలిచిన జట్టు, క్వాలిఫైయర్-1 లో ఓడిన జట్టుతో మే 29 తేదీన ముల్లాన్‌పూర్‌లోనే క్వాలిఫైయర్-2 మ్యాచ్ ఆడుతుంది. ఇందులో విజేతగా నిలిచిన జట్టు మే 31 తేదీన అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగే గ్రాండ్ ఫైనల్‌లో టైటిల్ కోసం పోరాడుతుంది. నిజానికి ఈ ఏడాది ఫైనల్ మ్యాచ్ బెంగళూరులో జరగాల్సి ఉన్నప్పటికీ, కొన్ని స్థానిక భద్రతా కారణాల వల్ల బీసీసీఐ ఈ వేదికను అహ్మదాబాద్‌కు మారుస్తూ గతంలోనే నిర్ణయం తీసుకుంది.

## చరిత్ర సృష్టించిన నొవాక్ జకోవిచ్

### ఫ్రెంచ్ ఓపెన్‌లో నొవాక్ జకోవిచ్ శుభారంభం



సెర్బియన్ టెన్నిస్ దిగ్గజం నొవాక్ జకోవిచ్ సరికొత్త చరిత్ర సృష్టించాడు. అతడు మాజీ టెన్నిస్ ప్లేయర్ రోజర్ ఫెదరర్ ఆల్?టైమ్ రికార్డ్?ను బ్రేక్ చేశాడు. ప్రస్తుతం రోలాండ్ గారోస్ (ఫ్రెంచ్ ఓపెన్?) 2026లో ఆడుతున్నాడు. అయితే ఈ టోర్నీలో తొలి మ్యాచ్?లో బరిలోకి దిగడంతోనే నొవాక్? తన కెరీర్?లో అరుదైన ఘనత సొంతం చేసుకున్నాడు. మే 24న ఫ్రెంచ్ ఓపెన్ ప్రారంభమైంది. ఈ టోర్నీలో తొలి రోజే నొవాక్ తన మొదటి పోరులో ఫ్రెంచ్ ఆటగాడు గియోవన్నీ మ్పెట్షి పెరికార్డ్‌ను ఢీ కొట్టాడు. అయితే ఈ మ్యాచ్?లో అతడు గ్రౌండ్?లోకి దిగడంతోనే రికార్డు సాధించాడు. గ్రాండ్ స్లామ్ టోర్నమెంట్ పురుషుల విభాగంలో 'మెయిన్ డ్రా'లో అత్యధికసార్లు పాల్గొన్న ఆటగాడిగా నొవాక్ తన పేరును రికార్డుల్లోకెక్కించుకున్నాడు. ఒక గ్రాండ్?స్లామ్ టోర్నమెంట్‌లో పాల్గొనడం నొవాక్?కు ఇది 82వ సారి. ఇందులో రౌండ్ ఆఫ్ 128, రౌండ్ ఆఫ్ 64, రౌండ్ ఆఫ్ 32, రౌండ్ ఆఫ్ 16, క్వార్టర్ ఫైనల్స్, సెమీ ఫైనల్స్, ఫైనల్స్? ఉన్నాయి. ఈ క్రమంలోనే ఈ సెర్బియన్ స్టార్ రోజర్ ఫెదరర్ రికార్డును బ్రేక్ చేశాడు. ఫెదరర్ తన కెరీర్?లో 81 'మెయిన్ డ్రా' మ్యాచ్‌లు ఆడాడు. సుదీర్ఘ కెరీర్?లో నొవాక్ ఫ్రెంచ్ ఓపెన్?లో పాల్గొనడం ఇది 22వ సారి. దీంతో ఫ్రెంచ్ ఓపెన్?లో అత్యధిక సార్లు పాల్గొన్న ఆటగాడిగానూ నిలిచాడు. ప్రస్తుతం ఫ్రెంచ్ స్టార్ రిచర్డ్ గాస్కెట్ (22సార్లు)తో సమానంగా నొవాక్ సంయుక్తంగా అగ్రస్థానంలో కొనసాగుతున్నారు. ఇక అతడు ఇప్పటిదాకా మూడుసార్లు ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్ నెగ్గాడు. గతంలో 2016, 2021, 2023లలో ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్?ను జకోవిచ్ కైవసం చేసుకున్నాడు. ఇప్పుడు నాలుగో టైటిల్ సాధించడమే లక్ష్యంగా బరిలోకి దిగాడు. కెరీర్?లో 22వసారి ఫ్రెంచ్ ఓపెన్?లో పాల్గొన్న నొవాక్ టోర్నీలో శుభారంభం చేశాడు. పురుషుల సింగిల్స్ మ్యాచ్?లో గియోవన్నీ మ్పెట్షి పెరికార్డ్‌పై 5-7, 7-5, 6-1, 6-4 తేడాతో విజయం సాధించాడు. అయితే మ్యాచ్?లో నొవాక్ మొదటి రౌండ్‌లో తన సెట్‌ను కోల్పోయాడు. ఆ తర్వాత నొవాక్ అద్భుతంగా పుంజుకున్నాడు. వరుసగా మూడు సెట్లలో నెగ్గి మ్యాచ్?ను కైవసం చేసుకున్నాడు. ఇక రెండో మ్యాచ్?లో ఫ్రెంచ్ ప్లేయర్? వాలెంటైన్ రాయర్?ను నొవాక్ ఎదుర్కోనున్నాడు. ఈ మ్యాచ్ బుధవారం (మే 27) జరగనుంది.

## పద్మశ్రీ పురస్కారంతో మెరిసిన హర్మన్‌ప్రీత్ కౌర్



భారత మహిళల క్రికెట్ జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సోమవారం, మే 25, 2026న పద్మశ్రీ పురస్కారాన్ని ప్రదానం చేశారు. ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో, దేశ క్రికెట్‌కు ఆమె చేసిన విశేష కృషికి ఈ ఉన్నత గౌరవం దక్కింది. ఆమె నాయకత్వంలోనే గత నవంబర్‌లో భారత మహిళల జట్టు స్వదేశంలో ప్రపంచకప్‌ను గెలిచి చారిత్రక విజయాన్ని అందుకుంది. ఈ విజయంలో ఆమె కీలక పాత్ర పోషించారు. ప్రతిష్టాత్మక అవార్డును స్వీకరించడానికి క్రీమ్ రంగు సంప్రదాయ దుస్తులలో హాజరైన ఆమె అందరి దృష్టిని ఆకర్షించారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన మొదటి పౌర పురస్కారాల ప్రదానోత్సవంలో రాష్ట్రపతి రెండు పద్మ విభూషణ్‌లు, ఆరు పద్మ భూషణ్‌లు, 58 పద్మశ్రీ అవార్డులను అందించారు. 2026 సంవత్సరానికి మొత్తం 131 పద్మ పురస్కారాలకు కేంద్రం ఆమోదం లభించింది. వీటిలో ఐదు పద్మ విభూషణ్‌లు, 13 పద్మ భూషణ్‌లు, 113 పద్మశ్రీలు ఉన్నాయి. మిగిలిన గ్రహీతలను రెండో విడతలో సత్కరించనున్నారు. క్రీడా రంగం నుండి హర్మన్‌ప్రీత్ కౌర్ తో సహా పలువురు ప్రముఖులకు పద్మ పురస్కారాలు లభించాయి; భారత పురుషుల క్రికెట్ కెప్టెన్ రోహిత్ శర్మకు కూడా పద్మశ్రీ లభించినా హాజరు కాలేదు. టెన్నిస్ దిగ్గజం విజయ్ అమృత్‌రాజ్‌కు పద్మభూషణ్; బల్‌దేవ్ సింగ్, భగవాన్‌దాస్ రాయ్‌క్వార్, కె. పంజనీవేల్, ప్రవీణ్ కుమార్, సవితా పునియాకు పద్మశ్రీలను అందించారు. హర్మన్‌ప్రీత్ కౌర్ తన తరం అత్యంత డైనమిక్, ప్రభావవంతమైన క్రికెటర్లలో ఒకరిగా నిలిచారు. ఆమె నాయకత్వ పటిమ భారత మహిళల క్రికెట్‌ను సరికొత్త శిఖరాలకు చేర్చింది. గత జనవరిలో ఈ అవార్డుకు ఎంపికైన ఆమె, తన విశేషమైన కెరీర్‌లో మరో మైలురాయిని అధిగమించారు.

## అదరగొట్టిన అర్జున్ టెండూల్కర్..

క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ తనయుడు అర్జున్ టెండూల్కర్ లక్నో సూపర్ జెయింట్స్ తరఫున అరంగేట్రం చేశాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 )లో భాగంగా శనివారం పంజాబ్ కింగ్స్ తో జరిగిన పోరులో అతడు ప్లేయింగ్ ఎలెవెన్‌లో ఆడాడు. ఈ మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ నెగ్గి ప్లే ఆఫ్స్ ఆశలను సజీవంగా ఉంచుకుంది. 2025 వరకు కూడా అర్జున్ టెండూల్కర్ ముంబై ఇండియన్స్‌కు ప్రాతినిధ్యం వహించాడు. ఒకటి రెండు మ్యాచ్‌లు కూడా ఆడాడు. అయితే 2026 సీజన్‌కు ముందు ట్రేడ్ ద్వారా లక్నో సూపర్ జెయింట్స్‌కు మారాడు. రంజీల్లో కూడా ముంబై తరుఫున అవకాశాలు రావడం లేదనే ఉద్దేశంతో గోవాకు అర్జున్ టెండూల్కర్ మారాడు. ఇక లక్నోకు మారిన తర్వాత కూడా అర్జున్ టెండూల్కర్‌కు వెంటనే అవకాశాలు రాలేదు. తొలి 13 మ్యాచ్‌లకు అతడు డ్రింక్స్ మోస్తూ కనిపించాడు. అయితే 14వ మ్యాచ్‌లో లక్నో తరఫున ఆడే అవకాశం వచ్చింది. ఈ సీజన్‌లో లక్నో అట్టర్ ఫ్లాప్ ప్రదర్శన చేసింది. కేవలం 4 మ్యాచ్‌ల్లోనే నెగ్గింది. 8 పాయింట్లతో సీజన్‌ను చివరి స్థానంతో ముగించింది. పంజాబ్ కింగ్స్‌తో జరిగిన పోరులో అర్జున్ టెండూల్కర్‌కు అవకాశం రాగా.. తొలుత బ్యాటింగ్‌లో 5 బంతుల్లో 5 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. ఇక బౌలింగ్‌లో మాత్రం ఆకట్టుకున్నాడు. 4 ఓవర్లు వేసిన అర్జున్ టెండూల్కర్ 36 పరుగులు ఇచ్చి ఒక వికెట్ తీశాడు. అదే సమయంలో ఎన్నో మ్యాచ్‌ల అనుభవం ఉన్న ఇతర బౌలర్లు ధారాళంగా పరుగులు సమర్పించుకున్నారు. పంజాబ్ కింగ్స్‌తో జరిగిన పోరులో అర్జున్ టెండూల్కర్‌వే బెస్ట్ బౌలింగ్ ఫిగర్స్. షమీ 2 వికెట్లు తీసినా 45 పరుగులు సమర్పించుకున్నాడు. ప్రిన్స్ యాదవ్ 3 ఓవర్లలో 32 పరుగులు.. మోసిన్ ఖాన్ 4 ఓవర్లలో 48 పరుగులు.. దిగ్వేష్ రాఠీ 3 ఓవర్లలో 39 పరుగులు ఇచ్చుకున్నారు. వీరు ఈ సీజన్‌లో చాలా మ్యాచ్‌లే ఆడారు. అయితే వీరి కంటే అర్జున్ టెండూల్కర్ బెటర్‌గా బౌలింగ్



చేయడం విశేషం. అర్జున్ టెండూల్కర్ లక్నో డెబ్యూ అనంతరం సచిన్ టెండూల్కర్ ఎక్స్ వేదికగా ట్వీట్ వేశాడు. క్రికెట్‌లో సహనం చాలా ముఖ్యమన్నారు. తండ్రిగా గర్విస్తున్నానంటూ పేర్కొన్నాడు. నీకు ఎంతో ఇష్టమైన క్రికెట్ కోసం కష్టపడంటూ సలహా ఇచ్చాడు. ఈ క్రమంలో తొలి 13 మ్యాచ్‌ల్లో అవకాశాలు రాకపోయినా.. ఏ మాత్రం నిరాశ పడకుండా చివరి వరకు స్ఫూర్తితో ఉన్నావనే అదే నీకు అవకాశాన్ని తెచ్చిందని సచిన్ పేర్కొన్నాడు. ప్రస్తుతం ఈ ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.

## గేల్ రికార్డు బద్దలు కొడతా..

ఐపీఎల్ 2026 సీజన్లో రాజస్థాన్ రాయల్స్ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ తన అద్భుతమైన బ్యాటింగ్‌తో అదరగొడుతున్నాడు. లీగ్ దశలో ప్రపంచ స్థాయి బౌలర్లను కూడా ఊచకోత కోస్తూ తన జట్టును ప్లేఆఫ్స్ చేర్చడంలో ఈ బీహార్ కుర్రోడు కీలక పాత్ర పోషించాడు. ముంబై ఇండియన్స్ జట్టుతో జరిగిన డూ ఆర్ డై మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ గెలిచి టాప్-4లో అడుగుపెట్టిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఆరెంజ్ క్యాప్ రేసులో దూసుకుపోతున్న వైభవ్ సూర్యవంశీ.. తాజాగా క్రికెట్ ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచే ఓ కీలక ప్రకటన చేశాడు. టీ20 క్రికెట్ చరిత్రలోనే ఎవరికీ సాధ్యం కాని రీతిలో డబుల్ సెంచరీ బాదుతానని వైభవ్ సూర్యవంశీ ధీమా వ్యక్తం చేశాడు. ఇటీవల ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ కెవిన్ పీటర్సన్ హోస్ట్ చేస్తున్న 'ది స్విచ్' అనే టాక్ షోలో వైభవ్ సూర్యవంశీ పాల్గొన్నాడు. ఈ సందర్భంగా పీటర్సన్‌తో మాట్లాడుతూ.. యూనివర్స్ బాస్ క్రిస్ గేల్ ఐపీఎల్‌లో నెలకొల్పిన ఒకే ఇన్నింగ్స్‌లో అత్యధిక పరుగుల (175లి) ఆల్‌టైమ్ రికార్డును తాను బద్దలు కొట్టాలనుకుంటున్నట్లు వెల్లడించాడు. "నాకు టీ20 క్రికెట్‌లో 200 పరుగులు చేయాలని ఉంది. నేను గనుక ఒక మ్యాచ్‌లో పూర్తి 20 ఓవర్లు క్రీజులో నిలబడి బ్యాటింగ్ చేయగలిగితే.. కచ్చితంగా క్రిస్ గేల్ రికార్డును దాటి డబుల్ సెంచరీ మార్క్‌ను అందుకుంటాను" అని వైభవ్ సూర్యవంశీ అత్యంత నమ్మకంతో స్పష్టం చేశాడు. 2013 ఐపీఎల్ సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరపున గేల్ చేసిన 175 పరుగుల రికార్డు ఇప్పటివరకు పదిలంగా ఉంది. ఈ సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ తరపున ఓపెనర్‌గా బరిలోకి దిగుతున్న వైభవ్ సూర్యవంశీ అద్భుతమైన ప్రదర్శనతో ఆకట్టుకుంటున్నాడు. ఇప్పటివరకు ఆడిన 14 మ్యాచ్‌ల్లో 41.64 సగటుతో, ఏకంగా 232.27 అనే అద్భుతమైన స్ట్రైక్ రేట్‌తో 583 పరుగులు సాధించాడు. ఇందులో ఒక సెంచరీ (హైదరాబాద్‌పై 103 పరుగులు) తో పాటు 3 హాఫ్ సెంచరీలు కూడా ఉన్నాయి. ప్రస్తుతం ఆరెంజ్ క్యాప్ రేసులో 5వ స్థానంలో ఉన్న వైభవ్.. లీగ్ దశలో అత్యధిక స్ట్రైక్ రేట్ కలిగిన టాప్-5 బ్యాటర్లలో నంబర్ వన్‌గా నిలిచాడు. సిక్సర్ల సునామీతో మైదానాన్ని హోరెత్తిస్తున్న వైభవ్ సూర్యవంశీ.. ఈ సీజన్‌లో ఇప్పటివరకు అత్యధిక సిక్సర్లు బాదిన బ్యాటర్‌గా కూడా రికార్డు సృష్టించాడు. కేవలం 14 మ్యాచ్‌ల్లోనే అతను 53 భారీ సిక్సర్లు కొట్టాడు. 2012లో క్రిస్ గేల్ ఒకే ఐపీఎల్ సీజన్‌లో నమోదు చేసిన అత్యధిక



సిక్సర్ల (59) రికార్డును బ్రేక్ చేయడానికి వైభవ్ కేవలం 7 సిక్సర్ల దూరంలో మాత్రమే ఉన్నాడు. మే 27న న్యూ చండీగఢ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరగబోయే 'ఎలిమినేటర్' మ్యాచ్‌లో ఈ యంగ్ సెన్సేషన్ ఎలాంటి విధ్వంసం సృష్టిస్తాడో అని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

Edited, Published and Owned by Baddala LaKshmi Narayana, and Printed at BADDAL Publications, #B.No.28/07, R.G.K. Apartments, Bellary Road, Kurnool - 518 003. A.P.
Editor Baddala Lakshmi Narayana, Redg. No. APTEL/2011/40367. chattamnews@gmail.com. baddalpublications@gmail.com. Cell: 916000 3999 / 4999 / 5999